THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ, Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 15 హైద్రాబాద్, సోమవారం 17-1-1966, ** 4 పేజీలు 7 పైసలు

100227

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా	7 పైసలు
అధివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

నాల్గురెట్ల పరిపంట

న్యూఢిల్లీ, జనవరి 16: ఢిల్లీ సమీపంలోని ఒక గ్రామములో ప్రయోగపూర్వకంగా జరిపిన వరి సేద్యంవల్ల సాంప్రదాయకమైన పద్ధతులకన్నా ఆధునిక విధానాలతో పండించబడిన నాల్గు రెట్లు హెచ్చు పరచుట స్పష్టమైంది. వరంగల్ ఖాజాన్ గ్రామములో ఈ క్రొత్త పద్ధతివల్ల హెక్టారుకు 53 క్వింటల్‌ల పండ్లు పండినవి. సాధారణ సేద్యంలోగల ప్రక్క పొలాలలో హెక్టారుకు 18 క్వింటల్ లే పండినవి. వ్యవసాయ పరిశోధనా కార్యక్రమం క్రింద వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, రాగులవంటి పంటలను మేలిరకం విధానాలలో పండించుటకు 8 వందల శోధకులు పని చేయగలరు.

శ్రీమతి ఇందిరాగాంధి ఏకగ్రీవ ఎన్నికకు కృషి

కామరాజ్‌తో నాయకుల మంతనాలు

న్యూఢిల్లీ, జనవరి 16

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవముగా జరిగేలా చేయుటకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు కృషిచేస్తున్నారు. బుధవారమువాడు జరుగ వలసిన పార్టీ సమావేశానికై కాంగ్రెసు ఎం. పి. లంతా రాజధానికి చేరుకుంటున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయము కాంగ్రెసు అధ్యక్షులు కామరాజును కలసి ఐదు నిముషాలు మాట్లాడారు. ప్రతి కలవారు శ్రీమతి గాంధిని కలువగా ఈ సమావేశము కేవలము సౌహార్దపూర్వకమైన దన్నారు.

నేడు కాంగ్రెసు అధ్యక్షులిరగంటసేపు కలిసిన జగ్‌జీవన్‌రామ్ పార్టి నాయకుని ఎన్నికను ఏకగ్రీవముగా జరిపించడంలో శ్రీ కామరాజ్ కృతకృత్యం కాగలదని అన్నారు. వారికి అసాధ్యమైంది లేదన్నారు. పార్టీ నాయకత్వానికి శ్రీమతి ఇందిరా గాంధి పేరును రాష్ట్రాల ముఖ్యమంత్రులు సూచించడం మీకు సమ్మతమేనా? అన్న ప్రశ్నకు అంతా కాంగ్రెసు అధ్యక్షుని చేతుల్లో ఉన్నదని సైద్ధాంతికంగా వారికూట అందరికీ శిరోధార్యమన్నారు గజీవన్ రాం.

నేటి ఉదయము కాంగ్రెసు అధ్యక్షుని గౌరవించిన వారిలో అతుల్యఘోష్, వి. సుబ్రహ్మణ్యం, వి. కృష్ణమీనన్, వి. వి. వాయక్, సంగర్నసింగ్, సత్యనారాయణ సిన్హా, ఎస్. నంజప్పరెడ్డి, ఎల్. ఎన్. మిశ్రా, విశుదేంద్రమిశ్రా, ఎస్. వి. రామస్వామి యు వి. పార్లమెంటు సభ్యుల బృందము కలరు.

కామరాజు వివరణ

నేటి ఉదయము తమను కలసిన వ్రుడు కాంగ్రెసు పార్లమెంటుపార్టి నాయకత్వానికి శ్రీమతి ఇందిరా గాంధి నిలబడాలని ముఖ్యమంత్రులు కోరుకున్నటుల కామరాజు తెలిపామని చెప్పారు.

ప్రతిపక్ష ప్రతినిధులు జగజీవన్ రాం ఎవరికెంట ఉన్నారు అని ప్రశ్నించగా మన అందరి వెంట అని కామరాజ్ అన్నారు.

ప్రశ్న:-కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకత్వాన్ని నిర్ణయించే అధికారం ముఖ్యమంత్రులకేనని అంటున్నారు నిజమేనా?

సమా:-ప్రతిఒక్కరికీ తమ అభిప్రాయాల ప్రకటించే స్వేచ్ఛ ఉన్నది. రాష్ట్రాలు నేవి లేవని కేంద్రం ఎక్కడ ఉన్నది ముఖ్యమంత్రులు నిస్వార్థముగా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రాలు లేకపోతే భారత దేశం, పార్లమెంటు ఎలా ఉంటుంది?

ప్రశ్న:-శ్రీమతి గాంధీనే ఎన్నుకోవాలని ఉద్యమం సాగుతున్నదని అంటున్నారు.

సమా:-ప్రతి ఒక్కరికీ సమీకృతముగా సమష్టి సంక్షేమానికై కలసి పనిచేసే హక్కు కలదు:-

ముఖ్యమంత్రులకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుని నిర్ణయించే లేక ఎన్నుకొనే హక్కు ఓటు చేసే హక్కు లేదని కొందరంటున్నారని ఒక విలేఖరి అడుగగా ఉద్రిక్తుడై అట్టి ప్రశ్నల వేయరాదన్నారు కామరాజ్. క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని ప్రతిఒక్కరూ దేశప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలన్నారు

ప్రశ్న:-నాయకత్వపు పోటీకి అధికార అనధికార అభ్యర్థులు ఉన్నారా?

సమా:-వారు తెలియదు.

ఆఫ్గన్ రాయబారి భౌతికదేహం కాబూలుకు చేరవేత

న్యూఢిల్లీ, జనవరి 16

ఢిల్లీలో చనిపోయిన ఆఫ్గనిస్తాన్ రాయబారి శారీరక యాత్రిక విమానంలో నేడు కాబూలుకు తీసికెళ్లారు.

రాయబారి లూడిన్ గత శుక్రవారము హృదయచలనమాగి చనిపోయారు

వీరి భౌతికకాయాన్ని విమానంలో పెడుతుండగా గౌరవ సూచకంగా తుపాకులు పేల్చబడ్డాయి.

ఉపరాష్ట్రపతి జాకీర్ హుస్సేన్, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రభృతులు లూడిన్ ఇంటికి వెళ్ళి వారి మృతదేహంపై పుష్పమాలలనుంచారు.

శ్రీ స్వరణ్ సింగ్ భౌతికకాయం వెంట విమానాశ్రయానికి వెళ్ళి విమానం బయలు దేరేవరకూ అక్కడే వున్నారు.

శ్రీ మొరార్జీకి ఓటుచేసిన వారి జాబితా ప్రకటన

మితవాద కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగే సూచన

కొత్తఢిల్లీ, జనవరి 16

కాము శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగా ఎన్నిక కావటాన్ని ఆహ్వానిస్తామనిచెబుతూనాయకత్వానికి శ్రీ మొరార్జీదేశాయినిపోటిచేయనిస్తే కాగుంటుందని మితవాదవర్గ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఎ డాంగే అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జనవరి 19 వాడీ సమావేశంలో శ్రీమతి ఇందిర నాయకత్వ స్థానానికి ఎన్నిక అయ్యే విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ మాట చెప్పారు.

ప్రజలు తెలుసుకొనుటకు వీలుగా శ్రీ మొరార్జీదేశాయికి ఓటుచేసినవారి జాబితాను ప్రకటిస్తే శ్రీ డాంగే సూచించారు.

ఎన్నికలు రహస్యబ్యాలెట్ ద్వారా జరుగుకాయన్న విషయాన్ని వారి దృష్టికితేగా ఇటువంటి విషయాలలో జరిగే రహస్య బ్యాలెట్ ఓటింగు రహస్యంగా వుండదు గదా అని కమ్యూనిస్టు నాయకులు చైర్మన్ డాంగే అన్నారు.

వియత్‌కాంగ్‌లపై అమెరికన్ విమానాల దాడి

4 మంది గెరిలాలు మరణించినటు అంచనా

సైగాన్, జనవరి 16

సైగాన్‌కు పశ్చిమ దిశలోని అడవుల్లో దాక్కొన్న వియత్‌కాంగ్ గెరిల్లాలపై అమెరికన్ సైనిక విమానాలు, నౌకాదళం యుద్ధవిమానాలు బాంబులు వేసి దాదాపు 40మంది గెరిల్లాలను చంపివేశాయి. ఈ బాంబుల దాడి రేగం. లపాటు జరిగింది.

సైగాన్‌కు ఆనుకొని సైగాన్ నదీ ఆధారపడివుంది. దట్టమైన అడవులలో అంతవారంటే ఎక్కువమంది చనిపోయివుంటారని అమెరికన్ సైనిక ప్రతినిధి చెల్లడించాడు.

18ఫ్యుటర్ విమానాలు బాంబులు వేస్తుండగా గెరిల్లాలు 6 మంది మంటలు అంటుకొని పారిపోయి, అమెరికా దక్షిణ వీయ్నాంకు మద్దతుగా సైనిక చర్యలను కొనసాగించగలదని అమెరికన్ ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఈ వైమానిక దాడి జరిగింది.

వియత్‌నామ్ సమస్యకు కీలకం యు. ఎస్. దురాక్రమణ విధానమే

ఉత్తర వియత్‌నామ్ ప్రతినిధి విమర్శ

టోకియో, జనవరి 16

శాంతి సంప్రదింపులకై అమెరికా చేసే ప్రతిపాదనలు కేవలము మోసముతో కూడుకున్నవని తుది విజయం లభించేవరకు పోరాడుతామని ఉత్తర వియత్‌నామ్ నేడు ప్రకటించింది.

కమ్యూనిస్టుపార్టీ వార్తా పత్రిక హనోయ్‌లో అజ్ఞాతవ్యక్తి పేరుతో ఉత్తర వియత్‌నామ్ అధికారి ఒకరు అమెరికన్‌లు పందలువేల పర్యాయం శాంతిని గూర్చి మాట్లాడుతూనే వారి దురాక్రమణ తత్వాన్ని విడనాడటము లేదని యు. ఎస్. అధ్యక్షులు జాన్సన్ యొక్క ఇటీవలి సందేశములో ఏమీ లేదని వ్యాఖ్యానించారు. వియత్‌నాం ప్రస్తుత సమస్యయొక్క మూలము యు. ఎస్. దురాక్రమణ విధానము తప్ప మరేంలేదని. శాంతి సంప్రదింపులని యు. ఎస్. ప్రభుత్వము అన్నప్పుడు అందులో దాగివున్న వియత్‌నామ్ సమస్యకు కీలకం యు. ఎస్. దురాక్రమణ విధానమే అని ఆ పత్రిక పేర్కొంటుంది.

భారత్‌లో ప్రస్తుతం మొత్తం 10కోట్లమంది కరువు బాధితులు

అంతర్జాతీయ ఆహార-వ్యవసాయసంస్థ వెల్లడి

రోమ్, జనవరి 13

భారత దేశంలో వచ్చిన కరువువల్ల ప్రస్తుతం 1.8కోట్ల పిల్లలతోపాటు మొత్తం 10 కోట్లమంది భారతీయులు తిండి కొరతకు లోనవుతున్నారని నేడుఇక్కడ ఐక్యరాజ్యసమితి ఆహార-వ్యవసాయ సంస్థ ప్రకటించింది.

దాదాపు 6లేక 7నెలలవరకు కొనసాగే ఈకాటక పరిస్థితులను ఎదుర్కొడానికి వెంటనే భారతదేశానికి అంతర్జాతీయ సహాయం అవసరమని నివుణులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉత్తర, మధ్య భారతదేశంలోని రాష్ట్రాలు రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ లలో కాటక జాడువరిస్థితులు తీవ్రంగా వున్నాయనిఈప్రకటనపేర్కొంటున్నది

దక్షిణ రాష్ట్రాలలో అంతగా కరువులేకున్నా ఆంధ్రప్రదేశ్, మైసూర్ ఒరిస్సాలలో కూడా ధాన్యసరఫరా కొంత దీర్ఘదుతున్నదని వివరాలు వెల్లడిస్తున్నాయి

లాహోర్‌లో నల్గురి అరెస్టు

తాష్కెంటు ఒప్పందానికి అసమ్మతి సందర్భంగా

లాహోర్, జనవరి 16

తాష్కెంటు ఒప్పందానికి నిరసనగా ఇక్కడ అనుమతిలేకుండా బహిరంగ సభ జరిపినందుకు ముస్లింలీగ్ ప్రతిపక్ష నుండలి ప్రధాన కార్యదర్శిని ఇంకా కొందరు ఇతర రాజకీయ నాయకులను, కొందరు విద్యార్థులను నేడు పోలీసులు అరెస్టుచేశారు.

వీరిని అరెస్టుచేసి పోలీసులు తీసుకెడుతుండగా ప్రజలు హర్షధ్వానాలు చేస్తూ "కాశ్మీర్ విమోచనోద్యమం" అని నినాదాలు చేశారు

జనవరి 24నాడు రంజాన్ పండుగ ముగియగానే పాలుగు ప్రతిపక్ష పార్టీలు తాష్కెంటు ఒప్పందంపై దర్శనలు జరపడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాయి.

తాష్కెంట్ ఒప్పందం "అవమానకరమైన పత్రమని" కొందరు ప్రతిపక్ష నాయకులు ఇప్పటికే విమర్శించారు.

స్థానిక పత్రిక ఒక మూసవేస్తూ పెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రతిపక్ష నాయకులతో ముఖాముఖి వ్యక్తిగత చర్చలు జరిపి పరిస్థితిని వివరించాలని, అలాగే ప్రజల సమక్షంలో తమ అభిప్రాయాలని వెల్లడించాలని కోరింది.

రాజ్యాంగ చట్టాన్ని దగ్ధం చేసిన వారు ఎన్నికల్లో పాల్గొనరాదు

మద్రాసు, జన 16

(యు. పి. యస్): రాజ్యాంగ చట్టాన్ని పూర్తిగానూ, కొంతగానూ, దగ్ధం చేసిన వారికి పంచాయతీలలో పాల్గొనేఅవకాశమివ్వగూడదనే పైకోర్టుతీర్పయాన్ని కామనసమర్థిస్తున్నామని ప్రముఖ ద్రవిడ కజగం నాయకుడైన పెరియార్ ఇ. వి. రామస్వామి నాయకర్, యు. పి యస్. ప్రత్యేక విలేఖరితో మాట్లాడుతూ అన్నారు. ఈవిషయంలో ఆయన ప్రజా ప్రతినిధ్య చట్టాన్ని గూర్చి ప్రస్తావించి అటువంటి నేరాలు చేసినవారిని లోకసభలో, రాష్ట్ర శాసన సభలలో ప్రవేశాన్ని నిషేధించే హక్కు ఆ చట్టానికి లేదని, అటువంటివారిని ఎన్నికలకు నిలబడకుండా చేయటానికి ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించటం అవసరమని ఆయన అన్నారు

డల్లా యుద్ధాన్ని నిరోధక ఉద్ధృతము చేయడమే శాన్తిస్తున్నదని గూడా తమకు వారాడు.

సుకర్నోకు ఇండోనేషియా సైన్యము మద్దతు

సింగపూర్, జనవరి 16

ప్రసిడెంట్ సుకర్నోకు ఇండోనేషియా సాయుధ దళాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. రక్షణ మంత్రి సాయుధ దళాల ప్రధానాధికారి అగు జనరల్ సూహర్తో సైనిక వైమానిక నౌకా విమాన మరియు పోలీసుదళాధిపతులు 175 ప్రజా సంస్థలు సుకర్నోకు మద్దతు ఇస్తూ సమష్టి ప్రకటనను చేశాయి.

తాష్కెంట్ ఒప్పందం జాతీయ గౌరవానికి అవమానకరమట

ప్రజలు వ్యతిరేకించాలని భారతీయ జనసంఘ కార్యవర్గ తీర్మానం

కాన్పూర్, జనవరి 16

తాష్కెంట్ ఒప్పందం భారత దేశానికి విరుద్ధముగాను, జాతీయ గౌరవానికి అవమాన కరముగాను ఉందని, పాక్ దురాక్రమణను ఎదిరించిన దృఢ సంకల్పముతోనే ప్రజలు ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించాలని నేడిక్కడ భారతీయ జనసంఘ్ కార్యవర్గ సమితి విజ్ఞప్తి చేసింది.

కార్యవర్గం నేడు వర్కింగు కమిటి సమావేశములో తాష్కెంట్ ఒప్పందానికి విరుద్ధముగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. యీ సందర్భములో పార్లమెంటు ప్రభుత్వ కార్యక్రమాలను గుర్తుచేస్తూ పాక్ దురాక్రమణ పట్ల ప్రభుత్వ దీక్షను జ్ఞాపకమునేసి ఒప్పందాన్ని తిరస్కరించాలని కార్యవర్గం అభిప్రాయ తీర్మానములో పేర్కొన్నది.

ఆగస్టు 6 వాడు ఉన్న పోటీకి ముందు భారత సేనలను ఉపసంహరించడము సిద్ధాంత రిత్యా పొరపాటు, జాతీయ రక్షణకుకూడా ప్రమాదకరమైన చర్యఅని ఈతీర్మానం భయాన్ని వెలిబుచ్చింది.

శ్రీ శాస్త్రి అకస్మికమైన విషాద మరణాన్ని అనరగా తీసుకొని ఈఒప్పందాన్ని ప్రజల నెత్తిపై రుద్దాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. యీ ఒప్పందాన్ని జాగ్రత్తగా పరిశీలించి ముందు ముందే ఫలితాలను గమనించడము అవసరమని తీర్మానము హెచ్చరిస్తున్నది.

బర్మా - భారతీయులకు ప్రభుత్వ సహాయం

బర్మానుండి స్వదేశానికి వస్తున్న భారతీయ శాంతికాముకులు తమవద్దనుండ్న కనీస అవసరాల రూపాయల విలువగల వగల తంచుకొనుటకు కేంద్రప్రభుత్వం అనుమతించాలని భారతీయ జనసంఘ కార్యవర్గము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నేడు ఇచ్చట సమావేశమైన జనసంఘ కార్యవర్గము ఒక తీర్మానంలో కస్టమ్స్ చట్టము ప్రకారము శాంతికాముకులపై చర్య తీసుకొనడము మానాలని వారిపై వేసిన అరిమానాల ఉపసంహరించాలని సాధ్యమైన పరచుకున్న వస్తువుల ఇచ్చి వేయాలని గూడా కోరింది.

శాంతికాముకులు భారత దేశానికి తిరిగి వస్తేముందు రంగూన్‌లోని భారత రాయబార కార్యాలయములో డిపాజిట్ చేసిన నగలను భారత దేశానికి తెప్పించుటకు ప్రభుత్వము తగు చర్యలు తీసుకోవాలని ఆనగలను వాని సొంత వారులకు ఇచ్చి వేయాలనికూడా ఈ తీర్మానములో కోరనైనది.

బర్మా ప్రభుత్వము స్వాధీన పరచుకున్న బర్మా భారతీయుల ఆస్తులకు నష్టప రాన్ని చెల్లించమని గూడా కోరాలి [illegible] సములో సూచింపనైనది. బర్మా [illegible] వివిధ కారణాలవల్ల ఇబ్బందులకు గురఅయ్యే భారతీయులకు ప్రభుత్వము తగు సహాయాన్నిఇవ్వాలనికూడా కోరనైనది.

నైజీరియా పాలన సైన్యానికి అప్పగింత

లాగోస్, జనవరి 16

నైజీరియా ఫెడరల్ మంత్రిమండలి దేశ పరిపాలనాధికారాన్ని సైన్యము మరి పోలీసు అధికారము చేసింది.ఇప్పుడు ప్రభుత్వాన్ని సైనిక నాయకుడు మేజర్ జనరల్ ఆరోంసి పడపుకు [illegible]

[illegible] తిరుగుబాటు దారు అరెస్టుకు సైనిక నైజీరియా ఫెడరల్ శీఘ్ర ప్రభాని జాడ తెలియ రాలేదు.

బ్రిటన్ బంగారము నిలవల పెరుగుదల

డిసెంబరులో పౌ 60,0,000

లండన్, జనవరి 16

బ్రిటన్ బంగారం నిలవలూ, మూడ్రానికి విలైన కరెన్సీ నిలవ డిసెంబర్‌లో పౌ 60 లక్షలు పెరిగింది. డిసెంబరు 31 నాటికి వీటినిలువ పౌ 1.078 మిలియన్‌లు. ఇది స్టెర్లింగ్ ప్రాంత దేశాల కేంద్ర నిధి కూడా కేంద్ర శ్యాంకుల నుంచి లోగడ తీసుకున్న అప్పులలో కొన్నింటినీ,అమెరికా, కెనడాలకు కొన్ని మొత్తాలనూ చెల్లించిన తరువాత యీ పెరుగుదల కలిగిందనీ గమనించవలసిన సంగతి ఉత్తర అమెరికా నుంచి తెచ్చిన అప్పుల భారాన పౌ 60 లక్షల కంటే ఎక్కువయే బ్రిటన్ కిందటి నెలలో చెల్లించినది.

నేతాజీ జయంతి

ఘనముగా జరపటానికి పి.యస్.పి. సన్నాహాలు

భోపాల్, జన 16

జనవరి 23వ తేదీన నేతాజీ జయంతిని ఘనముగాజరపునని మధ్యప్రదేశ్ రాష్ట్రములోని తన సంఘాలన్నిటికి ప్రజా సోషలిస్టు పార్టీ ఆదేశించింది. ఈవిషయంగా కార్యక్రమాన్ని గురించి కేంద్రం సంఘవారి నుండి ప్రత్యేకమైన ఆదేశాలేమి లేకపోయినా ప్రత్యేకతపేరీ, బహిరంగసభ జరుగుతాయి అయితే మధ్యప్రదేశ్‌కుచెందిన రాష్ట్ర కార్యాలయం వివిధ జిల్లాల్లోని ప్రజా సోషలిస్టు కార్యాలయాలకు, కార్యకర్తలకు నేతాజీ జన్మదినోత్సవాన్ని ప్రముఖ జాతీయ దినముగా పరిగణించి ఉత్సవాలను ఘనముగా చేయవలసిందని ఆదేశించింది.

(యు పి.యస్.)

కరాచి నుండి 1300 భారతీయుల రాక

బొంబాయి, జనవరి 16

కరాచి నుండి సముద్ర మార్గంగా బుధవారం 13 వందల భారతీయులు వీరిలో అధిక సంఖ్యాకులు ముస్లింలు నేడు ఇక్కడికి వచ్చారు. వీరంతా ఇండియా-పాకిస్తాన్‌ల పాయుధఘర్షణ కాలంలో పశ్చిమ పాకిస్తాన్‌లో నిర్బంధి పబడినవారు వీరిలో ఎక్కువభాగం రెండు దేశాలమధ్య పోరాటం ప్రారంభము కావడానికి ముందు వ్యాపారం మరియు వివిధ పనుల నిమిత్తం వెళ్ళిన వారు కలరు.

అమెరికానుండి వచ్చే ఆహార ధాన్యాలు

నౌకలనుండి దింపడానికి, రవాణాకు ఏర్పాట్లు

బొంబాయి, జనవరి 16

పి. యల్. 480 కార్యక్రమము క్రింద అమెరికా నుండి త్వరలో రానున్న ఆహార ధాన్యాలను నౌకలనుండి దింపి నిర్ణీత ప్రదేశాలకు పంపడానికై తగు ఏర్పాట్లు బొంబాయి రేవులో చేయబడుతున్నాయి. బొంబాయి పోర్టుట్రస్టు జనరల్ మేనేజర్ పి. అ. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన రేవునుండి త్వరితగతి ఆహారధాన్యాల రవాణాకై ఒక కమిటి వేయబడినది. ఈ కార్యక్రమం క్రింద యునైటెడ్ స్టేట్సు పంపే ఆహారధాన్యాలలో 40 శాతం అనగా 8-6 మిలియన్ టన్నులు త్వరిత కాలంలో బొంబాయి రేవుకు చేరనున్నాయి.

జవాన్లకు విశాఖం

పౌరకేంద్రమండలి కార్యదర్శి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 16

ఉపయోగించిన వస్త్రాలను, వేరు శనగపప్పువంటి తినుబండి సామగ్రి విశాఖముగా యిచ్చేదాతలు వారిని జవాన్లకు పంపవలసి పంపరాదనిచెపుతూ పౌరకేంద్రమండలి కార్యదర్శి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఈ విధంగా పంపిస్తే తప్పుగా అర్థం చేసుకో వచ్చనీ, అయిష్టం కలగొచ్చనీ అందుచేతఉపయోగించిన వస్త్రములూ, పౌర కేంద్ర మండలికి పంపితే వారు వాటినన్నిటినీ పరభాగాల కారకం పరి పరిశుభ్రపరిచి సర్వాసుల కొరకు వినియోగిస్తానీ ఆయన చెప్పారు.

ధరలు తగ్గింపునకు ఇండోనీషియా విద్యార్థుల ప్రదర్శనలు

అధ్యక్షభవనం ముందు గార్డులతో ప్రదర్శకుల సంఘర్షణ

బోగోర్, జనవరి 16

ధరలుతగ్గించాలనికోరుతూ జకార్తా విశ్వవిద్యాలయవిద్యార్థులుఅధ్యక్షులు సుకర్నో బోగోర్ వేసవిభవనముందు ప్రదర్శనలు చేశారు. వీరిని చెదరగొట్టుటకు జావాలాపోలీసులు గాలిలోనికి తుపాకులుపేల్చారు.

సైన్యాధ్యక్షులు మేజర్ జనరల్ సుహార్తో కలగచేసుకొని విద్యార్థులను సంతృప్తి పరచివంపారు

విద్యార్థులు 70లారీలలో వచ్చారు. వారిని అడ్డగించిన జావాలాపోలీసులపై ఘర్షణకు దిగారు.

అధ్యక్షుని జన్మోత్సవం పై భవనంలో జరుగుతున్న మంత్రిమండలి సమావేశంలో విద్యార్థుల ప్రతినిధి కూడా ఉన్నారు

పెరుగుతున్న నియ్యం, పెట్రోలు ధరలూ, రవాణాఛార్జీలూ రూపాయి ధరమార్పులకు సరసనగా విద్యార్థులు జకార్తా, బాండుంగులలో వరుసగా నాలుగురోజులు ప్రదర్శనలు చేశారు,

ఆర్థికచట్టాలను పునఃపరిశీలనచేయుమని అధ్యక్షులు సుకర్నో కాబినెట్ మంత్రులకు సూచించారు.

మంత్రిమండలి సమావేశానికి ప్రతిపక్ష ప్రతినిధులు కూడా హాజరయినారు.

సింహళ భారతీయులకు పునరావాసం

కల్పించటానికి మద్రాసు ప్రభుత్వ కృషి

మద్రాసు, జన 16

తమపట సింహళ ప్రభుత్వం చూపుతున్న వైఖరి కారణముగా స్వదేశానికి తిరిగివస్తున్న భారతీయులకు పునరావాసము కల్పించటానికి మద్రాసు నవభుత్వం పథకాలను తయారు చేస్తున్నది. సింహళములో దశాబ్దాలుగా పాదుకుపోయిన భారతీయుల పౌరసత్వంపై ఆప్రభుత్వంవిధించిన ఆంక్షలు పాఠకులకు విదితమే.

మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన ఈ పథకాలకు కేంద్ర ప్రభుత్వము తగు ఆర్థిక సహాయం ద్వారా తోడ్పడుతుంది. సుమారు 5,25,000 మంది భారతదేశానికి పునరావాసానికయి రానున్నారు. వీరిలో చాలామందికి ప్రభుత్వం తలపెట్టిన టీ, కాఫీ తోటలలో పనులు కల్పించవలసి యుంటుంది. ఇందుకై మద్రాసు ప్రభుత్వం ముఖ్యముగా నీలగిరి, కన్యాకుమారిజిల్లాల్లో పిడివేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని ప్రతిపాదించింది.

(యు.పి.యస్.)

నాయకుని ఎన్నికపట్ల ముఖ్యమంత్రుల తొందరపాటు

ఇద్దరు అస్సాం ఎం. పి. విమర్శ

గౌహతి, జనవరి 16

కాంగ్రెసు వర్కింగ్ కమిటి పార్టి నాయకుని పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ సభ్యులు ఎన్నుకోవాలని నిర్ణయించినా, కొందరు రాష్ట్ర ముఖ్యమంత్రులు మరికొందరు కాంగ్రెసు పెద్దలు ఆనిర్ణయాన్ని పరిమాతంలోనూ చేయక పార్లమెంటు సభ్యులపై ఒత్తిడి తీసుకొచ్చి తమ పలుకుబడిని వినియోగించుకొన ప్రయత్నం చేస్తున్నారని నేడు అస్సాం రాష్ట్రపు ఇద్దరు కాంగ్రెసు ఎం. పి లు శ్రీ పి. చేలియా, శ్రీ ఆర్. యన్. కాకోతి విమర్శించారు

న్యూఢిల్లీకి బయలుదేరే ముందు ఈఇద్దరు సభ్యులు నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు. పార్లమెంటు సభ్యులు తమ నాయకున్ని న్యాయ సమ్మతమైన సొంత నిర్ణయంతో ఎన్నుకోగలరు. వారికి రాష్ట్ర [illegible] ప్రముఖుల మార్గదర్శకత్వం లేదని ఈసభ్యులు స్పష్టపరిచారు.

కేవలం ఒక ఉత్తమ నాయకుని ఎన్నుకోడమే కాకుండా, దేశంలోని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే నిమిత్తం కూడా ఈఎన్నిక ఉత్తమ సంప్రదాయాన్ని పాటించవలసిన సుంచి అవకాశాన్ని ఇస్తున్నదని వారు పేర్కొన్నారు.

రక్షణనిధికి రు.2500ల విశాఖము

పెద్దపెండ్యాల బాలమిత్ర నాట్యమండలి పథకం

పెద్దపెండ్యాల, జనవరి 16

ది. 8-1-1966న పెద్ద పెండ్యాల బాలమిత్ర నాట్యమండలివారు దేశరక్షణ నిధికై "పల్లెపడుచు" నాటకమును ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఘనపురం జిల్లాకు పి. డి. ఓ శ్రీ కోటయ్య గారు అధ్యక్షత వహించారు. హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ పంతం పాపయ్యగారు యీ ప్రదర్శనను ప్రారంభిస్తూ, ప్రస్తుత పరిస్థితులలో దేశరక్షణ ప్రయత్నమునకు ఇట్టి నాటకప్రదర్శనములు ఉత్తమ సాధనములని, వీటిపై వచ్చు డబ్బును దేశ రక్షణ కార్యక్రమాలకు వినియోగించుటకు శేయస్కరము, ఆదర్శనీయమని ప్రశంసిస్తు నాట్యమండలి సభ్యులు పూనుకున్న యిట్టి కృషి ప్రశంసనీయమైనదని అన్నారు. అంతకుముందు గ్రామ ప్రముఖులు శ్రీ వి. శ్రీనివాసరెడ్డి స్వాగతం చెప్పారు. సమితి సభ్యులు శ్రీ యస్. జగన్నాథం కృతజ్ఞతలు చెప్పారు. యీప్రదర్శన నిర్వహణకై వరంగల్ నుండి శ్రీ సుహమ్మద్ యి స్మాయిల్ మ్యూజికల్ పార్టీవారు ఉచితంగా పాల్గొని సహకరించారు నిధి సేకరణలో శ్రీ జి. దామోదర్ రెడ్డి శ్రీ వి. యాదవరెడ్డి నాట్య మండలి డైరెక్టర్ శ్రీ టి. వెంకటయ్య ముఖ్యులు గా పని చేశారు.

షియా సాయుధ దళాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. రక్షణ మంత్రి సాయుధ దళాల ప్రధానాధికారి అగు జనరల్ నాసుతన్ సైనిక నౌకా విమాన మరియు పోలీసుదళాధిపతులు 175 ప్రజా సంస్థలు సుకర్నోకు మద్దతు ఇస్తూ సమష్టి ప్రకటనను చేశాయి.

ఆర్థిక రంగంలో స్వయం పోషకత్వ సాధన

శ్రీలాల్ బహదూర్ ప్రధాన సిద్ధాంతమని శ్రీఅశోక మెహతా

న్యూఢిల్లీ, జనవరి 16

ఆర్థిక రంగంలో స్వయంపోషకత్వ సాధనే శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ప్రధాన సిద్ధాంతమని, ప్రణాళికా రచనా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా ప్రణాళికా రచనా సంఘం పక్షపత్రిక "యోజన" వచ్చే సంచికకు వ్రాసిన సంపాదకీయ వ్యాసములో శ్లాఘించారు. ఆర్థిక స్వయం పోషకత్వ సాధనకు ఆర్థిక పురోభివృద్ధి కృషి. అందుకు సంబంధించిన వాటికి ముందు ప్రాధాన్యం యివ్వడం అత్యవసరమని కూడా ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక పురోభివృద్ధి కృషి, ఆర్థిక ప్రణాళిక విషయంలో, యితరులెవరూ కన్పరచని మానవతా దృక్పథాన్ని, నిర్దుష్టవిధానాన్ని, శ్రీశాస్త్రి అనుసరించారని ఈ శతాబ్దపు, గ్రామ ప్రజలపట్ల; ప్రజాసామాన్యముపట్ల ఆయనకు గాఢాభిమానాలను పెంపొందింప చేసినదనీ, వ్యవసాయ రంగము అభివృద్ధి చెందితేనే, దేశ సౌభాగ్యము పెంపొందగలదన్నది ఆయన పరమ విశ్వాసమనికూడా శ్రీఅశోక మెహతా పేర్కొన్నారు దేశంలో కల్పించవలసి వున్న విద్యుచ్ఛక్తి సౌకర్యాలూ, విద్యుచ్ఛక్తి సౌకర్యాలూ రైతుల అభ్యున్నతికి విశేషంగా తోడ్పడగలవనీ ఈ అవకాశాలను రైతులకు నిరోధించరాదనీ శ్రీశాస్త్రి సిద్ధాంతాలనీ, అందుకే ఆయన చతుర్థ ప్రణాళికలో వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారనీ కూడ ఆ సంపాదకీయంలో శ్రీ మెహతా వివరించారు.

ప్రణాళికలను రూపొందించడంలో రాజకీయ అవసరాలకు అయనఎన్నడూ అవకాశం యివ్వలేదనీ, ప్రజల అవసరాలను తీర్చడమే ప్రధానంగానీ, రాజకీయ చదరంగం అంటే ఆయనకు మతరామూగిట్టదనీ శ్రీ మెహతా అన్నారు.

మెదడులో రెండు రకాల విభిన్న మయిన జీవకణాలు

బ్రిటిష్ శాస్త్రవేత్త వెల్లడి

పాసడేనా (అమెరికా), జన 16

మెదడులో రెండు రకాల విభిన్న జీవకణాలు వున్నాయని ఒక బ్రిటిష్ శాస్త్రవేత్త ఇటీవల కొత్తగా కనిపెట్టాడు. ఈ రెండింటిలో ఒకరకమైన జీవకణాలు మెదడులో ప్రమాదకరమయిన ప్రతిక్రియలను నిరోధిస్తున్నాయని, ఆ విధముగా మనిషి ప్రతిదీ చేర్చుకోడానికి ఇవి ముఖ్యముగా తోడ్పడుతున్నాయని ఈ శాస్త్రవేత్త వివరించారు.

కాలిఫోర్నియా టెక్నాలజీసంస్థలో ప్రసంగిస్తూ లండన్ యూనివర్సిటీ కాలేజీలోని శరీరశాస్త్రం ఆచార్యుడు డా. జాన్ యంగ్ పై అంశాన్ని వెల్లడించారు.

డా. యంగ్ ఒకచివ్ర ఆక్టోపస్ (ఎనిమిదికాళ్ళ జంతువు) జంతువును పరీక్షించి పై నిర్ణయానికి వచ్చాడు. ఇదేమాదిరి జీవకణాలు మనిషితో పాటు అన్నిరకాల జంతువులలో తప్పక వుంటాయని ఆయన అన్నారు.

మెదడులో ఒకే రకమయిన జీవకణాలు వున్నాయని, అవి విద్యుత్ ఆవేశాలను పంపుతూ వుండటం వల్ల అభ్యాసం సాధ్యమవుతూ ఉందని ఇంతవరకు శాస్త్రవేత్తలు నమ్ముతూ వచ్చారు

మెదడుకు తెలిసిన కొన్ని ప్రమాదకరమయిన సంకేతాలు మెదడులోకి ప్రవేశించినపుడు ఆ భారిని ఆపివేస్తూ ఈ ప్రత్యేకజీవకణాలు ఎరిజామా అనే పదార్థాన్ని పంపుతాయి- అప్పుడు ప్రమాదకరమయిన పనులు జరగవు.

హిందుస్థాన్ ఇన్‌సెక్టిసైడ్ సంస్థ

కార్మికులకు బోనస్ చెల్లింపు

కొత్తఢిల్లీ, జనవరి 16

పబ్లిక్ రంగం సంస్థలన్నిటికీ బోనస్ సంఘంసిఫార్సులను పరిశీలించవలసిందిగా కేంద్ర కార్మిక, ఉపాధికల్పనమంత్రిత్వశాఖ సిఫార్సుచేశారు. భారత ప్రభుత్వ యాజమాన్యములో వున్న హిందూస్థాన్ క్రిమిసంహార కౌషధోత్పత్తి సంస్థ ఢిల్లీ, అల్వాయేలలోని తమ ఫ్యాక్టరీలలో పనిచేసే సిబ్బందికి బోనసుచెల్లించవ నిర్ణయించింది. ఈ బోనస్ ప్రాతిపదిక జీతం, కడువు భత్యాలలో సహా పరిగణించి మీద ముట్టే సొమ్ములో నూరింట ఇరవై వంతులు వుంటుంది.

ఈనిర్ణయం ఫలితంగా ఈవ్యాపార సంస్థకు సాలీనా రూ. 8 లక్షలు అదనముగా ఖర్చవుతుంది.

ఈ సంస్థకు చెందిన ఢిల్లీ ఫ్యాక్టరీ 1965 లో 1512 మెట్రిక్ టన్నుల టెక్నికల్ డిడిటి ఉత్పత్తి చేసింది. నిజానికి, 1965లో 1844 మెట్రిక్‌టన్నుల టెక్నికల్ డిడిటి ని ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు ఇంతకు ముందే సంవత్సరంలోనూ యీ ఫ్యాక్టరీలో యింత హెచ్చుగా ఉత్పత్తి సాధించలేదు.

పిండి మరలను తయారు చేసే కర్మాగారం

భోపాల్, జనవరి 16

పిండి మరలను తయారుచేసే కర్మాగారమొకటి త్వరలో నేగ్వాలియర్‌లో నెలకొల్ప బడుతుంది. ఈ కర్మాగారం, 25 50,100 టన్నుల శెపానిటి గల పిండిమరలను, వాటికి తావలసిన విడి భాగాలను తయారు చేస్తుంది. ఈ విషయంగా, న్యూఢిల్లీలోని మెస్సర్స్ రామనారాయణ్ అండ్ బ్రదర్స్ అను ప్రైవేట్ సంస్థకు కేంద్ర సంస్థ, కర్మాగారాన్ని నిర్మించుమని ఉత్తర్వులిచ్చింది. (యు. పి. ఎస్.)

19నూ తన పరిశ్రమల స్థాపనకు లైసెన్సులు

గత సంవత్సరపు చివరి మూడు మాసాలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్, జనవరి 16

1965వ సంవత్సరము సెప్టెంబర్ తరువాతి మూడుమాసాల కాలములో రాష్ట్రప్రభుత్వము 19 పారిశ్రామిక లైసెన్సులను ఇచ్చింది.

తూర్పుగోదావరి జిల్లాలోని చెల్లూరు, విశాఖపట్నం జిల్లాలోని పటాన్చెరువు చక్కెర ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తిని వెయ్యినుండి 1600 టన్నులకు పెంచుటకూ, శ్రీ కాకుళం జిల్లాలోని శ్రీకాకుళనగరము చక్కెర ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తిని 600 టన్నుల నుండి 800టన్నులకు పెంచుటకూ ప్రభుత్వం అనుమతించింది.

కరువరి, అదోని నగరాలలోని నూలు మిల్లులలోని కడుళ్ళ సంఖ్యను 12,000 నుండి 25,000కు పెంచుటకూ, రామగుండములో 12 000 కడుళ్ళతో ఒక మిల్లును కొత్తగా ఏర్పరచుటకూ లైసెన్సులు ఇచ్చింది.

యంత్రశక్తితో నడిచే మరనాగళ్లు సాలుకు 12,000 ఉత్పత్తి చేయుటకు అల్విన్ వారికి లైసెన్సు ఇవ్వబడింది.

మందులు, విద్యుత్ ట్రాన్సు ఫార్మర్సు ఇత్యాదులు ఉత్పత్తి చేయుటకు, నవత నగర్ లోని పారిశ్రామిక వాడలోని పారిశ్రామిక యజమానులకు కొత్తగా లైసెన్సులు ఇచ్చారు.

సాలుకు 900 టన్నుల ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయుటకు బొంబాయిలోని ఒక పరిశ్రమకు లైసెన్సు ఇచ్చారు.

పంజాబ్ భాషారాష్ట్ర సమస్య

చండీగఢ్, జనవరి 16

భాషాప్రాతిపదికగా, పంజాబ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించే విషయంలో పంజాబ్ మంత్రివర్గంలో చీలికలు ఏర్పడ్డాయి. సిక్కుమంత్రులందరూ, (ఒక్కదర్యాసింగ్ మినహా) భాషా ప్రాతిపదిక విభజనను బలపరుస్తున్నారు.

జలంధర్ నియోజక వర్గంనుంచి వచ్చిన మంత్రులు, ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్‌తోసహా, ప్రస్తుత పంజాబ్ రాష్ట్రం ఇలాగే ఎటువంటి విభజన లేకుండా ఉండిపోవాలని కోరుతున్నారు.

హిందీ మాదలాలకు చెందిన వాళ్ళు ఈసమస్యపై ఎటువంటి నిశ్చిత నిర్ణయాలకూ రాలేదు

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీరామకిషన్ ఇటీవలచేసిన ప్రసంగాలు, వ్యక్తపరచిన అభిప్రాయాలు, అధికార నిర్ణయాలే రూఢివరుస్తున్నాయి. ఈవిషయములో ముఖ్యమంత్రి రామకిషన్, హోంమినిస్టర్ శ్రీదర్యాసింగ్, ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీరిజిల్ రాం పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీరణబీర్ సింగులు ప్రధానామాత్యునితో సంప్రదించటానికై ఢిల్లీ వెళ్ళుతారని తెలుస్తున్నది

పార్లమెంటరీ కమిటీ. దాని చైర్మన్‌ల విషయంలో అమర్యాద పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు ప్రసిడెంట్ శ్రీభగవత్ దయాల్ శర్మచేసిన విమర్శనలు పంజాబ్ మంత్రివర్గం వారి మనస్సుల్ని నొప్పించటమేగాకుండా, మంత్రివర్గానికి ప్రదేశ్ కాంగ్రెసుకు మధ్యతీర్పడిన అగాధాన్ని మరింత వృద్ధిచేశాయి. (యు పి.యస్.)

ఈషర్ సింగ్ నేడిక్కడ గుండెపోటు వల్ల తమ 78వ ఏట మరణించారు. ప్రజలు వీరిని "భయ్యా" అని పిలిచేవారు.

సర్దార్ ఈషర్‌సింగ్ పంజాబీ భాషలో 14 గ్రంథాలను రచించారు. ఇటీవల వారికి లోకసభ స్పీకర్ శ్రీ హుకుం సింగ్ "సరోపా" (గౌరవ వస్త్రం)ని ప్రధానంచేసి సత్కరించారు.

ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు చట్టము

అమలు పరచుటలో ప్రభుత్వ సంస్థలే అశ్రద్ధ చేస్తున్నట్లు ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 16

దేశములో అత్యవసర పరిస్థితి ఏర్పడినది కనుక, పారిశ్రామిక శాంతిని కాపాడవలసి ఉన్నదని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అన్నారు.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ ప్రాంతీయ కమిటీ సమావేశాన్ని ప్రారంభిస్తూ కార్మిక మంత్రి ఈ విషయము చెప్పారు.

సమావేశానికి లేబరు కమీషనరు శ్రీ బి. సి. ఖన్నా అధ్యక్షత వహించారు. ఫీఫ్త్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ శ్రీ ఇ. వి. రామిరెడ్డి కూడా సభకు హాజరయినారు.

ఉద్యోగి-యజమాని మధ్య సామరస్యము పెంపొందినపుడే ఉత్పత్తి అధికమవుతుందని శ్రీ గురుమూర్తి అన్నారు.

యజమానుల ప్రతినిధులు శ్రీ వి యస్. భండారి, శ్రీ ఎ. ఎస్. రాజగోపాల్, కార్మిక ప్రతినిధులు శ్రీ జి. సంజీవరెడ్డి, శ్రీ గోవిందాచారి ప్రసంగించారు.

1952లో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టము ప్రాసయినపుడు, అది ఆరు పరిశ్రమలకే వర్తించేదనీ, 1960 డిసెంబరులో సవరించబడిన తరువాత ఇరవై లేక అంతకుమించిన సంఖ్యలో ఉద్యోగులను పెట్టుకునే ప్రతి సంస్థకూ వర్తింప చేయబడుతున్నదనీ ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ శ్రీ విశ్వనాథరెడ్డి అన్నారు.

1966వ సంవత్సరము జనవరి 1వ తేదీ నాటికి ఈ చట్టము 102 రకాల పరిశ్రమలకు వర్తింప చేయబడుతున్నదని చెప్పారు.

వ్యవసాయశాఖ, పబ్లిక్ వర్క్సు శాఖలవంటి ప్రభుత్వ రంగాలు, రోడ్డు రవాణా సంస్థ, విద్యుచ్ఛక్తిబోర్డువంటి ప్రభుత్వ రంగములోని సంస్థలే యీ చట్టాన్ని తమ పరిశ్రమలకు వర్తింప చేయుటలో జాప్యము చేస్తున్నాయని కూడా ప్రావిడెంట్ ఫండు కమీషనర్ వెల్లడించారు.

ప్రభుత్వ రంగాలలో పరిశ్రమలో ఈచట్టము ఎలా వర్తింప చేయబడుతున్నదీ తెలిసికొనుటకు, వచ్చే సమావేశానికి ఈ సంస్థలనుండి ప్రతినిధులను ఆహ్వానించాలనికమిటీ తీర్మానించింది.

శ్రీ ఎ. కె. సేన్ పదవీ స్వీకారం

కొత్తఢిల్లీ, జనవరి 16

శ్రీ ఎ. కె. సేన్ కేబినెట్ హోదాగల మంత్రిగానూ, శ్రీ యస్. వి. రామస్వామి ఉప మంత్రిగానూ, 15 ఉదయం రాష్ట్రపతి భవనంలో పదవీ స్వీకార సమారాధనలు తీసుకున్నారు. ప్రధానమంత్రి శ్రీ జి యల్. నందా శ్రీ అస్. యం. హజర్నవిస్, శ్రీమతి యం, చంద్రశేఖర్ ఈ పదవీ స్వీకారోత్సవానికి హాజరైనారు. విదేశాల్లో వున్న ఉపమంత్రి శ్రీ పానవాల్‌ఖాన్ మినహాగా, కేంద్ర మంత్రి మండలి సభ్యులందరూ ఇప్పటికి పదవీ స్వీకార ప్రమాణాన్ని తీసుకున్నట్లే.

ప్రధాన మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈ కింది వారిచే పార్లమెంటరీ కార్యదర్శులుగా పదవీస్వీకార ప్రమాణం చేయించారు,

1. శ్రీ అన్నా సాహెబ్ షిండే, 2. శ్రీ లలిత్ సేన్, 3. శ్రీ ఎస్. పి. జమీర్.

ప్రముఖ విద్యావేత్త సాధు వాస్వానీ మరణం

పూనా, జనవరి 16

ప్రముఖ విద్యావేత్త, సంఘ సేవకులు, రచయితయిన సాధు టి ఎల్. వాస్వానీ నేటి ఉదయం ఇచ్చట మరణించారు.

ప్రజాసోషలిస్టు కార్యకర్తల సమావేశం

భోపాల్, జనవరి 16

ప్రజా సోషలిస్టు పార్టీ, జాతీయ కార్యకర్తల సమావేశం న్యూఢిల్లీలో ఫిబ్రవరి 18 నుండి 20 వరకూ జరుగగలదని తెలుస్తున్నది. ఈ కార్యకర్తలు రాబోవు ఎన్నికలకై తమపార్టీ కార్యక్రమాలు. ఇతర పార్టీలతో పోలిస్తే తొలి ఎన్నికలలో విజయము పొందటానికి గట్టిఅవకాశాలుమున్నవు అంశాలు కూలంకషంగా చర్చిస్తారని తెలుస్తున్నది. (యు పి. యస్.)

నుమారు 5లక్షల మంది గ్రామీణులచే భీమా

జీవిత భీమాసంస్థ వార్షిక నివేదిక విశేషాలు

న్యూఢిల్లీ, జనవరి 16

భారత జీవితభీమా సంస్థ 1964-65వ సంవత్సరంలో 14లక్షల 44వేల పాలసీలను జారీచేసింది. ఈపాలసీల క్రింద భీమా చేయబడిన మొత్తం రూ. 701కోట్లు వీటిలో 10లక్షల 42వేల పాలసీలు మొదటి సారిగా భీమాచేసిన వారివి. భారతదేశంలో జారీ చేయబడిన పాలసీల క్రింద భీమాచేయబడిన మొత్తం సొమ్ములో నూరింట 72.6వంతులు ఈ పాలసీల క్రింద భీమా చేయబడిన సొమ్ము సమీక్షా కాలంలో భారతదేశంలో జారీచేయబడిన పాలసీల క్రింద భీమాచేయబడిన మొత్తం సొమ్ములో నూరింట 68.8 వంతులు.

సమీక్షా కాలంలో జీవిత భీమా చేసుకున్న వారిలో 5లక్షల 20వేల మంది గ్రామీణులు, దేశంలో జారీ చేయబడిన పాలసీలలో మొత్తం సంఖ్యలో గ్రామీణులకు జారీఅయిన పాలసీలు నూరింట 38.2వంతులు. ఈపాలసీల క్రింద భీమాచేయబడిన మొత్తం సుమారు రూ. 197కోట్లు.

వైద్యపరీక్ష అవసరంలేని భీమా పథకంక్రింద సమీక్షా కాలంలో 5లక్షల 90వేల పాలసీలు జారీ అయ్యాయి. వాటి క్రింద భీమా చేయబడిన సొమ్ము రూ. 145కోట్లు.

వివిధ గృహనిర్మాణ పథకాలను నిర్వహించేందుకు ఈసంస్థ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పులిచ్చే పద్ధతిని కొనసాగిస్తోంది. స్వంత యిల్లు కట్టుకోటం అనేపేరిట యీసంస్థ రూపొందించిన పథకం ఒక్క లేదా అంతకు పైబడిన జనాభాగల అన్ని పట్టణాలలోనూ అమలులో వుంది.

ఉద్యోగధర్మంకొరకు ఫారెస్టు ఉద్యోగి ఆత్మత్యాగం

హైదరాబాదు, జనవరి 16

కడపజిల్లా ఓనిపేటలోని చెక్ పోస్టు వద్ద పని చేస్తున్న జాలసుబ్బయ్య అనే ఫారెస్టు ఉద్యోగి దొంగతనముగా అడవి నుండి కలపను కొనిపోతున్న లారీని 1962 మార్చి 1 వ తేదీన ఆటకాయించారు. లారీని యెలాగైనా తోలుకపోవాలన్న కోరికతో లారీ డ్రైవరు ఉద్యోగిని చంపాడు.

డ్రైవరును పట్టుకుని కోర్టులో కేసు పెట్టారు.

ముద్దాయికి శిక్ష విధిస్తూ సెషన్సు కోర్టు జడ్జి, ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ, ధైర్యంగా ఆత్మత్యాగము చేసిన యువక ఉద్యోగి శ్రీ సుబ్బయ్యను కొనియాడారు

ప్రభుత్వం ఉద్యోగి కార్యకు పెన్షను, గాట్యుయిటీ ఇచ్చారు. మరణించిన సుబ్బయ్యకు బహుమానం కూడా ప్రకటించింది.

కమ్యూనిస్టుచైనాలో తిరుగుబాటుకు 20,000 సైనికులు

తాయ్‌పై, జనవరి 16

చైనాలో దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమయ్యారని తెలియవచ్చింది.

శ్రీశాస్త్రి మరణానికి నగర కాంగ్రెసు సంతాపం

హైదరాబాద్, జనవరి 16

శాంతి యాత్రకువెళ్ళిన శ్రీశాస్త్రి శాంతిని సాధించారుగాని, తిరిగిరాలేక పోయారని నగర కాంగ్రెసుకమిటీ ఆమోదించిన సంతాప తీర్మానములో పేర్కొన్నది.

సమావేశానికి నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయస్ సత్యనారాయణ అధ్యక్షతవహించారు.

నగర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వేదప్రకాశ్ దుసాజ్, నగర మేయరు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి, శాసనసభ డిప్యూటీ స్పీకరు శ్రీ వి కె. నాయక్, మాజీ మేయరు శ్రీ శ్యామ రావు ప్రభృతులు ప్రసంగించారు.

నాల్గవ సంస్కృతవక్తృత్వ పోటీలు

న్యూఢిల్లీ, జనవరి 16

సాంప్రదాయక పద్ధతి సంస్కృత సంస్థ నాల్గవ అఖిలభారత వక్తృత్వ పోటీలు ఈనెల 23, 24 తేదీలలో దర్భాంగాలో జరుగవలసి ఉండగా వచ్చేనెలకు వాయిదా వేయబడినవి. కేంద్ర విద్యామంత్రాంగం ఈతేదీలను తర్వాత ప్రకటింపగలదు.

"రక్షణ సామగ్రులు-లోహ విజ్ఞాన పరిశోధనలు"

హైదరాబాద్ పరిశోధనా సంస్థ డైరెక్టర్ ప్రసంగం

న్యూఢిల్లీ, జన 16

రక్షణావసరాలకు కావల్సిన వివిధ రకాల సామగ్రిని తయారు చేయడానికి అనేక రకాల లోహాలు, లోహ మిశ్రాలు అత్యవసరమనీ వాటిని మన దేశంలో ఉత్పత్తి చేయనందున విదేశాలనుంచి దిగుమతి చేసుకోవల్సివస్తున్నదనీ దేశంలోని లోహశాస్త్రజ్ఞులూ, పారిశ్రామికవేత్తలూ గట్టి కృషిచేస్తే తప్ప యీ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడం సాధ్యముకాదనీ హైదరాబాదులోని రక్షణ లోహవిజ్ఞాన పరిశోధనాసంస్థ డైరెక్టరు డా॥ ఆర్. వి తహమాంకర్ హైదరాబాద్ నగరములో ఈనెల 14,15 తేదీల్లో రక్షణ లోహ విజ్ఞాన శాస్త్ర విషయాలపయి జరిగినగోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు

లోహాలను, లోహ మిశ్రమాలను ఉత్పత్తి చేయడానికి కృషి అనేక దశలలో సాగాలనీ, ప్రయోగ కేంద్రాలలో పరిశోధనలు ఒకమాదిరి భారస్థాయిలో వాటిని అభివృద్ధి చేయడరీ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి చేయడము జంగాలనీ, అందువల్ల రక్షణ లోహ పరిశోధనా సంస్థ ఒక్కటే ఆ కృషిని నిర్వహించజాలదనీ ఆయన అన్నారు.

దేశంలో పరిశోధనా సౌకర్యాలు, సాంకేతిక విజ్ఞానం పుష్కలముగా వున్నదనీ, వాటిని వినియోగించి అవసరమైన అన్నిరకాల సరుకులనూ దేశములోనే ఉత్పత్తి చేయాలనీ ఆయన ఉద్బోధించారు. దేశములోని ఉన్నత శిక్షణాసంస్థలూ, పరిశోధనాసంస్థలూ, పరిశ్రమలూ, పరస్పర సమన్వయసహకారాలతో ఈ కృషిని కొనసాగించాలనీ, తమ అభిప్రాయాలూ సమన్వయానికి సంబంధించిన ప్రణాళికలను గురించి లిఖితంగా ప్రతినిధులందరికీ తెలియగలవనీ, యీ విషయములో సూచనలు చేయదల్చినవారు త్వరలో తమకు తెలియపరచుమనీ ఆయనఆశ్యర్థించారు.

ఇరాక్‌తో సరిహద్దు తగాదా పరిష్కారానికి ఇరాన్ సంసిద్ధత

ఇరాన్ రేడియో వివరణ

టెహరాన్, జన 16

ఇచ్చిపుచ్చుకొనే పద్ధతిలో ఇరాక్ ప్రధాని సూచించిన త్రిసూత్ర పథకం ప్రకారం సరిహద్దు తగాదాను పరిష్కారము చేసుకొనుటకు తాము సిద్ధమేనని ఇరాన్ ప్రభుత్వ రేడియో ప్రకటించింది.

దురాక్రమణను ఎదిరించగలమని కూడా రేడియో హెచ్చరించింది.

ఇరాక్ సరిహద్దునుండి ఇరాన్ సేనలను దూరంగా తరలించటం, ప్రచార యుద్ధాన్ని మానటం సరిహద్దుతగాదా పరిష్కారానికి ఉభయపక్ష ప్రతినిధులతో ఒక కమిషన్‌ను నియమించటం- ఇవీ ఇరాన్ ప్రకటించిన త్రిసూత్ర పథకపు సంస్థ సూత్రాలు.

ఉప్పునీటిని మంచి నీళ్లుగా మార్చే బ్రిటిష్ యంత్రాలు

కువైటులో వాడకం

లండన్, జన 16

సముద్ర జలాన్ని మంచినీళ్ళుగా మార్చే అయిదు బ్రిటిష్ యంత్రాలను కువైట్‌లో నెలకొల్పినారు. ఇట్టి కేంద్రాలలో ప్రపంచ మంతటిలో ఇదే పెద్దది. వీటిలో మూడు యంత్రాలు పనిచేయడం ప్రారంభమైనది. మిగతా రెండు యంత్రాలూ పనిచేయడము త్వరలో ప్రారంభమవుతుంది.

ఈ అయిదు యంత్రాల ఖరీదు పౌ 19,00,000 వీటిలో ఒక్కొక్కటి 10,000 ఇంపీరియల్ గ్యాలన్ల మంచినీళ్ళు రోజూ తయారు చేస్తుంది. వీటిని స్కాట్లాండ్‌లోని వీరవెస్టుగార్డు సంస్థ నిర్మించినది.

ప్రపంచంలో వాడుకలోఉన్న ఇట్టి యంత్రాలలో మూడింట రెండు వంతులు ఈ సంస్థ తయారుచేసినట్టివే. లైట్‌హౌస్‌లలో వాడకానికి ఉపయోగపడే విద్యుచ్ఛక్తితో, పనిచేసేటన్న యంత్రాలను ఈ సంస్థ ఇటీవల తయారు చేసినది. బ్రిటన్‌లో సముద్ర జలంనుంచి మంచినీటిని తయారుచేసే పద్ధతుల పరిశోధన కేంద్రాన్ని త్వరలో నిర్మించనున్నది. దీని నిర్మాణానికి పౌ 1,50,000లు అవుతుంది. ప్రపంచములో ఇట్టి పరిశోధన కేంద్రాల్ని టిలో ఇదే పెద్దదవుతుంది.

నైజీరియాలో సైనిక విప్లవం

ఇద్దరు ప్రాంతీయ మంత్రుల హత్య: ప్రధానిని విప్లవకారులు దాచినట్లు వార్త

పారిస్, జనవరి 16

నైజీరియాలో సైనిక విప్లవం జరిగి, అధికారం సైన్యపు హస్తగతమైంది.

ప్రాంతీయ ప్రధాన మంత్రులు ఇద్దరు హత్యగావించ బడ్డారనీ, సమాఖ్య ప్రధాని అబూబేకర్ తఫావా బలెవాను బందీగా ఎత్తుకు పోయారని తెలియవచ్చింది.

అఫ్రికాలో, గత రెండునెల్ల కాలంలోనూ జరిగిన సైనిక తిరుగుబాట్లలో ఇది బదవది.

ప్రధాని అబూబేకర్‌ను, సైప్రస్ అధ్యక్షులు మెకారియోస్ కలుసుకోనున్న సందర్భంలో ఈసంఘటనలు జరిగాయి.

బైటి ప్రపంచంతో వార్తాప్రసార సౌకర్యాలు నిరోధించబడటం చేత, అచ్చట ఏమి జరుగుతోంది స్పష్టంగా తెలియటంలేదు. అధ్యక్షుడు మెకారియోస్ జాడ కూడా తెలియలేదు.

అధ్యక్షులు అజికివే తిరుగుబాటు జరిగిన సమయంలో దేశంలో లేరు.

గాలిబుడగమీద నడిచే పడవ

లండన్ ప్రదర్శనలో చూపిస్తున్నారు

లండన్, జనవరి 16

నిలువచేసిన గాలిబుడగమీద నడిచే కొత్తరకం పడవను లండన్‌లో ప్రారంభమైన అంతర్జాతీయ పడవల ప్రదర్శనలో చూపిస్తున్నారు. ఒక మోటారుకారును చేరవేయడానికి సరిపోయేటంత పోటుంటుంది ఈపడవలో. పరిశ్రమకు అవకాశం విడదీయడానికి వీలైన రెండు పడవలనుకూడా చూపిస్తున్నారు ఈప్రదర్శనలో, 17 దేశాలనుంచి వచ్చిన రకరకాల పడవలున్న ఈప్రదర్శన ఇంతవరకూ జరిగిన అట్టి ప్రదర్శనలన్నింటిలోనూ పెద్దది.

గాలి బుడగమీద ప్రయాణంచేసే యీ కొత్తరకం పడవపేరు ఎఫ్ వాగ్లయిడర్. 65హార్స్‌పవర్ ఇంజన్ ఉన్నది, 80నాట్ల కంటే ఎక్కువ వేగంతో పోగలదు. టన్నుకంటే కొంచెం ఎక్కువ బరువు సరకులను ఈపడవలో చేరవేయవచ్చు.

అవసరమైనప్పుడు భాగాలను విడదీయడానికి వీలైన పడవను ప్లయ్‌వుడ్‌తో నిర్మించారు. మడత పెట్టినప్పుడు దినిపొడవు తొమ్మిది అడుగులు; వెడల్పు అయిదడుగులు, ఒక మనిషి సులభంగా చేరవేయవచ్చు.

లాభదాయకమైన పంటలపై ప్రభుత్వ ఆంక్షి వుండదు

రాజ్‌కోట్, జన 16

అధిక లాభాలు తీసుకురాగల పంటలపై ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలను విధించబోదని సౌరాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ప్రకటనకు ఇచ్చటి రైతులు ఎంతో హర్షాన్ని వెలిబుచ్చారు. ఇటీవలఖానాగడ్ జిల్లా పర్యటనలో శ్రీ దేశాయ్ రైతులకు ప్రభుత్వ వైఖరిని వెల్లడిచేశారు. సౌరాష్ట్రభూములు రైతులకు అధిక లాభాలు తీసుకురాగల పత్తి, వేరుశనగ పంటలకు అనువయినది. దేశం మొత్తంలోపండే వేరుశనగలో 26 శాతం ఒక్క సౌరాష్ట్రములోనే పండుతుంది. అయితే ఇటీవల ప్రబలిన ఆహార సమస్య కారణముగా ఆహార ధాన్యాలకు ప్రాముఖ్యంనిస్తూ లాభదాయకమైన పై పంటపై ప్రభుత్వము ఆంక్ష విధించాలని కొందరు యమ్.యల్.ఏలు ఆందోళన చేశారు. (యు-పి-యస్-

పెద్దపల్లి గుమస్తా సంఘం మహాసభ

కరీంనగరం, జనవరి 16

కరీంనగరంజిల్లా పెద్దపల్లి గ్రామమున శ్రీ వేముల మల్లేశంగారి దొడ్డిలో గ్రామసర్పంచ్ శ్రీ వి రమణయ్యగారిఅధ్యక్షతన ఇటీవలపెద్దపల్లి గుమస్తాసంఘము 16వ వార్షికోత్సవ మహాసభ జరుపబడినది.

రైల్వే హామాలి యూనియన్ కార్యదర్శి శ్రీ అంజయ్యగారు ఉపన్యసించుచు గుమస్తాల పాధక బాధలను వివరించుచు ప్రభుత్వం తగు విధముగా తోడ్పడుటకై ఉద్బోధించిరి.

ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల ఆర్థిక సంక్షేమ సంఘము జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ డి. రంగారావుగారు ఉపన్యసించుచు యజమానులు-గుమస్తాలు కలసి కట్టుగా నడవవలెనని వివరించుచు నేటి దేశక్షేమపరిస్థితి దృష్టిలో యుంచుకొని గుమాస్తాలు ప్రభుత్వమునకు దేశరక్షణ నిధిని ఇవ్వాలని విజ్ఞప్తిచేసిన వెంటనే గుమాస్తాలు పరియు రైల్వే హామాలీ యూనియన్ వారు ఒక దిన వేతనము దేశరక్షణ నిధికి ఇచ్చుటకై మహాసభలో ప్రకటించిరి.

గుమస్తాసంఘ కార్యదర్శి శ్రీ వెంకటనర్సుగారు కార్యదర్శి నివేదిక వినిపించిరి. తిరిగి ఎన్నికలు జరుపబడి శ్రీ పి. వీరవెంకటం అధ్యక్షులుగా, శ్రీ మాదాసు వెంకటనర్సు కార్యదర్శిగా ఎన్నుకోబడిరి.

పరిశ్రమలఅభివృద్ధికిప్రభుత్వశ్రద్ధ

న్యూఢిల్లీ, జనవరి 16

కొన్ని ముఖ్య పరిశ్రమల పట్ల ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక శ్రద్ధ వహించటానికి సంకల్పించింది. ఇనుము ఉక్కు, ప్రత్యేకమయిన ఉక్కు, భారీ ఎత్తు రసాయనిక ద్రవ్యాలు, యెరువులు, మానె, ఇంజనీరింగ్ పరిశ్రమలు ఈ ప్రణాళికలో చేరుతాయి. (యు. పి. ఎస్)

దిగుబడి అధికంగా వుండే వరి, గోధుమ విత్తనాలు

న్యూఢిల్లీ, జనవరి 16

ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో పండించటానికి, సాగుకు వినియోగించే వివిధ రకాల విత్తనాలను విడుదలచేసే కేంద్ర సంఘము, "సోనోరా-64"అన్న గోధుమ గింజలను పక్కకు చేసింది. ఈగింజలు అనావృష్టికి తట్టుకోగలవు. రసాయనిక ఎరువులను వాడినపుడు పంట దిగుబడి అధికంగా వుంటుంది.

పంటదిగుబడి అధికంగావుండే విత్తనాలను వినియోగించే కార్యక్రమాన్ని చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలములో 8కోట్ల 25లక్షల యకరాల భూమిలో అమలు పరచాలని కేంద్ర వ్యవసాయశాఖ తలపెట్టింది. దేశంలో వర్షపాతం సక్రమంగావుండి, నీటిపారుదల సౌకర్యాలున్న జిల్లాలలో దీన్ని అమలుపరుస్తారు.

ఈకొత్త రకపు గింజల సప్లయి కోసం వేసవిలో సీడ్స్ కార్పొరేషన్, సాక్ ఎక్స్‌టెన

విజ్ఞాన విశేషాలు

పెండ్లికన్న ముందు



పెండ్లి తరువాత సైనమీ కెట్టి శారణము వల్ల సైన స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ కౌహన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనము ను, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సఅరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00 నుండి 1-00 గం. సా॥ 4-00 నుండి 9-00 గం.

కుల్దీప్ మెడికల్ హోల్

(1947 స్థాపితము)

అబిడ్స్ యాపోలో, వెనుక సందులో బాంబల్లిచమన్, హైదరాబాద్.

ఈ శాస్త్రం పూర్తయ్యేవరికి ప్రపంచ జనాభా ఇప్పుడున్నదానికి రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం వున్న జనాభాకి పుష్టిగల ఆహారం సమకూర్చటానికి ప్రపంచంలో ప్రస్తుతంవున్న వనరులే సరిపోకుండా వుండగా, వారానికి పదిలక్షల చొప్పున పిల్లలు ఇంకా పుట్టుతున్నారు.

ఈవిధంగా జనాభా త్వరగా పెరగడంవల్ల కలిగే దారుణ ఫలితాల ప్రాభవం మీదదేశాలలో ఆర్థిక పరిస్థితులలో కనిపిస్తునే వున్నాయి. ఈ దేశాలలో కొత్తగా జన్మించిన ఈ పిల్లలను పోషించవలసి రావటంతో వీటితో ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచటానికి జరుగుతున్న కృషి నిష్ప్రయోజన మౌతున్నది.

జనాభా పెరుగుదల మూలముగా ప్రజలకు ఆహారం సమకూర్చటంతోనే కాకుండా, గృహ వసతి యేర్పాటు చేయడం, విద్యా సౌకర్యము కలుగజేయడం మొదలైన విషయాలలోకూడా అనేక ఇబ్బందులు ఎదురౌతాయి. అంతే గాకుండా పట్టణాలలో మురికివాడలలో జనబాహుళ్యం పెరుగుతుంది. పైగా పారిశ్రామికాభివృద్ధి కృషికూడా కుంటుపడుతుంది. వీటి ఫలితంగా, సాంఘిక, ఆర్థికాభివృద్ధి సన్నగిల్లుతుంది.

ఈసమస్య తీవ్రతను, ఉన్నత స్థానములతో కూడా గుర్తించినట్లు కనిపిస్తున్నది. జనాభా విషయాలను గురించి వైజ్ఞానిక పరిశీలనలు జరపటానికి ఉద్దేశించిన అంతర్జాతీయ సంఘం-ప్రపంచ బ్యాంకు, యునైటెడ్ నేషన్సుకు సంబంధించిన ఇతర ప్రత్యేక సంస్థలు. వీటి సహకారంతో యునైటెడ్ నేషన్సు, గత సెప్టెంబరునెలలో జనాభా పెరుగుదలకు సంబంధించిన పేర్వేరు అంశాలను చర్చించేందుకు ఒకసమావేశం యేర్పాటు చేసింది. జనాభా సమస్యకు సంబంధించిన విషయాలకుకూడా యునైటెడ్ నేషన్స్ సాంకేతిక సహాయం సమకూర్చాలని ఆసియా, దూర ప్రాచ్య దేశాలకు ఉద్దేశించిన యునైటెడు నేషన్స్ ఆర్థిక సంఘము సిఫారసు చేసింది.

అనేక జాతీయ ప్రభుత్వాలు, ముఖ్యముగా ఆగ్నేయ ఆసియా దేశాల ప్రభుత్వాలు, ఈ సమస్యకు పరిష్కరించటానికి తీవ్రముగాకృషి చేస్తున్నాయి. భారతదేశంలోకూడా జననాలసంఖ్యను తగ్గించడానికికృషి జరుగుతున్నది ఈసంఖ్యను వెయ్యికి 40 నుంచి 25కు తగ్గించేందుకుగాను ప్రజలు కుటుంబ నియంత్రణ పద్ధతులు వేగముగా అనుసరించేట్టు ఈదేశములో అమలు జరుగుతున్న కుటుంబ నియంత్రణ కార్యక్రమం ఆదర్శమై ఉంది.

జననాల సంఖ్యను తగ్గించే విషయములో ఇటీవల అనేక పరిశోధనలు జరిగాయి. ఈ సందర్భములో కొత్తకొత్త మంత్రులు, ఉపకరణాలను కనిపెట్టడము జరిగింది. ఈవిధముగా కొత్తగా కనిపెట్టిన వాటితో హార్మోన్లతో నిండిన మాత్రలు ఒకటి. ఈ మాత్రలను రోజుకు పుచ్చుకోవాలి- అయితే ఈ మాత్రం ఖరీదుచాలా ఎక్కువ-పైగా అంటే భర్తము కాకుండా వుండాలనే వీటిని ఎప్పుడూ తీసుకుంటూ వుండాలి- అందుచేత గర్భ నిరోధానికి ప్రపంచ మంతటా ఈ పద్ధతిని అనుసరించటము కష్టమౌతుంది.

గర్భనిరోధానికి ప్లాస్టికు సాధనాన్నొకదాన్ని గూడా కనిపెట్టారు. వీటినే ప్లాస్టికులూప్ అంటారు. వి దీర్ఘకాలం పనిచేస్తాయి. వీటి ఖరీదు తక్కువ-ఈ దేశములో గర్భ నిరోధానికి ప్లాస్టికులూపును వాడే కార్యక్రమాన్ని దేశవ్యాప్తముగా అమలు పరచడం జరుగుతున్నది-

గాలిని శుభ్రపరచే ఫిల్టర్‌లలో ఉపయోగించే క్రొత్త వస్తువులు

గాలిలోవుండే దుమ్ము, ధూళి, పొగ, క్రిములు మొదలైనవాటిని తొలగించి గాలిని శుభ్రపరచేందుకు చెకోస్లోవేకియాలో విజ్ఞాన పరిషత్తుకుచెందిన అనేకసంస్థలు గొప్పగా కృషి చేశాయి.

గాలిని మలినపరచే పదార్థాలను ఫిల్టర్లూ, విద్యుత్ పరికరాల (ఎలెక్ట్రిక్ సపరేటర్లు) సహాయంతో గాలినుంచి విడదీసే పద్ధతిని కనిపెట్టడానికి, ఈ మలిన పదార్థాలను గడ్డ కట్టుకునేటుగాచేసి ఆ తర్వాత గాలినుంచి వాటిని తొలగించటానికి భౌతిక, రసాయనిక పద్ధతులను కనిపెట్టడానికి, ఈ సంస్థలు కృషి చేశాయి.

"మైక్రాన్"కన్న సూక్ష్మమైన అణువులను గాలినుంచి తొలగించి గాలిని శుభ్రపరచేందుకే ప్రేగ్‌లోని పేటెంట్ కెమిస్ట్రీసంస్థ, 1960 నుంచి కృషిచేసింది. ఈ కృషి ఫలితంగా కొత్త ఫిల్టర్లను కనిపెట్టడం జరిగింది. ఈ ఫిల్టర్ల సహాయంతో గాలిలో మలిన పదార్థాలు తొలగించి గాలిని పూర్తిగా శుభ్రపరచటానికి వీలౌతుంది.

ఈ సంస్థ "హాలివినిల్ క్లోరైడ్" అన్న పదార్థాన్ని తయారు చేసింది. దీనే "పి.సి.వి" అంటారు. 0.1 మైక్రానుకన్నా చిన్నవైన అణువులనుకూడా దీనిలో తొలగించటానికి వీలౌతుంది. కొత్తగా కనిపెట్టిన ఈపదార్థాన్ని భారీ ఎత్తున ఉత్పత్తి చేయ నారంభించారు.

అత్యుష్ణ ప్రదేశాలలో ఉపయోగించటానికి ఈసంస్థ,గాలిపీచు,రాతిపీచు(సిలాస్పటికపు పీచు)" కయొలిన్ ఫైబర్స్‌తో తయారుచేసిన ఫిల్టర్లను అభివృద్ధి పరుస్తున్నది.

నేతితో వనస్పతి కల్తి

కనిపెట్టటానికి కొత్త పద్ధతి

నేతిలో వనస్పతి మొదలైనవి కల్తి చేసినట్లయితే కనిపెట్టటానికి హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలం ఒకపద్ధతి కనిపెట్టింది.

గోలకొండ గ్రంథాలయము

ఒకనాడు

రచన: విద్యాన్ విశ్వం

పు. 84 .. వెల రు. 2-50

ప్రాప్తిస్థానం: ఎం.వి.డి. రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.

విద్యాన్ విశ్వం రచించిన ఈ చారిత్రక కావ్యం వీరస్వర్గం పొందిన గొల్లపాలియ హంపన్న జీవితాన్ని చిత్రిస్తూవుంది. అతను ఆంగ్లేయపై విక్షిప్తుడై పరుగెత్తి ఇద్దరు స్త్రీ మానాన్ని రక్షించి తన ధర్మాన్ని నెరవేర్చిన ఉదాత్తం చారిత్రకసత్యము. గుంటకల్లు సమీపంలో గుత్తికోట పక్కనున్న చోట ఒకని సమాధిపైవున్న శిలాశాసనము ఈ సత్యాన్ని తెలుపుతుంది.

4 అక్టోబర్ 1898 న జరిగిన ఈ సంఘటన చారిత్రక నిజమైనా ఈతరం వారికి అసలు తెలవదనే అనుకోవాలి బ్రిటిష్ ఆధీనంలో వున్న భారత దేశంలో ఇలాంటి సంఘటనలు ఇంకెన్నో! కొన్ని ప్రాంతాలలోని కొన్ని సంఘటనలు మాత్రం చరిత్ర పుటల్లోకి ఎక్కాయి. కొన్ని కావ్యాన్ని పొందాయి. ఇటీవల వచ్చిన ఇలాంటి కావ్యమే "ఒకనాడు". విద్యాన్ విశ్వం సంప్రదాయ పద్ధతిలోనే ఈకావ్యాన్ని వివిధ పద్యరీతులలో చెప్పుకపోయారు.

గుత్తివద్దన్నూ రైల్వే లెవల్ క్రాసింగు కావలాదారి హంపన్నకు దగ్గరలో నేవున్న ఊరి కాపుకన్య వాగు మన్ను మనస్సు ఇచ్చి మనస్సు తీసుకుంది. ఆమె వ్యక్తిత్వాన్ని, అందాన్ని కవి కొన్నిచోట్ల అందంగా వ్యక్తపర్చారు.

అనులమిన్న ఉషస్సే
మిన్నువరలి శేల దిగిన
మెలకువ జూపున్.

వాగులమ్మ నిప్పువంటి పిల్ల అని రాయుతూ

"కించపరకుమేని-చించివేయు
నున్న, నీరు చేస్తమ్మునిగూడ"

అని కవి "చించివేయు" అని ఎత్తిపొడుగాను మోటుగా వాడాడు.

కొన్నిచోట్ల రెప్పనతీసి ఔంతో భావయుక్తంగా సందర్భశుద్ధితోనూ వుంది. తెల్లదొరలను గురించి రాయుతూ ఇలా అన్నారు:

ఈ వేళ కలిమి బలిమి
గోవెలలో కుట్రి
వేసుకొని తెల్లదొరల్
ఆ నీరధి దాటించిరి
పోనేపోయెను

మహాత్మత్వపూర్ణ చరిత్రల్"

ఒకచోట తొన్నచేలులో పాలకంకిని వర్ణిస్తూ సృష్టిరహస్యాన్ని తెప్పారు.

"పాలకడలి క్రమ్మటో లక్ష్మిపుట్టెను
పాలకంకి చాలు నేలనమ్మ
చో ఇంచె; రెండు చోట్లనుగూడ సం
పూర్ణమమ్మ సృష్టి కారణమ్ము"

ఒకనాడు (4.10-1898) వాగులమ్మ తనతోడుగా మరొక పల్లెపడుచుతో పోతుండగా దారిలో క్యాంపు వేసిన ఆంగ్లేయ సైనికులు ఆమెను బాగా తాగివుండి విరిద్దరిని బలాత్కరించాలని ప్రయత్నిస్తారు. వాళ్ళ అర్థ కాదాలు విని హంపన్న ఒక రెడుపు కట్టెతో మాత్రమే వారిని ఎదుర్కొంటారు. ఆ నిసాయిల్లో ఒకడు హంపన్నను విన్నటలో కాల్చివేస్తాడు. హంపన్న మరణించగానే వాగులమ్మ అడవులలోకి వెళ్ళిపోయి వాగులోకలసిపోతుంది.

ఈ సంఘటన ద్వారా ఆంగ్ల సైనికుల దురాగతాలు, కాలినలుగాన్నూ సాధారణ భారతీయ పౌరులు కూడా వారిని యెదుర్కొన్న తీరును తెలుపుతుంది.

ఆయితే ఈ ఘట్టాన్ని విద్యాన్ విశ్వం పద్యకావ్యంగా రచించి స్వర్ణమాత్రంగానే కృతకృత్యులైనారు. ఆనాడు జరిగిన సంఘటనను సంప్రదాయ ఫక్కీలో నే రచించాలని శాలోలు వారు దీనిని ఆధునిక కవితా పద్ధతిలో వ్రాయడానికి సాహసించలేదు. 30వ శతాబ్దం దాటి చిత్రము అన్ని అంశములను అధిగమించి పలుకుతున్న ఈ తరుణంలో ఇంకా సాంప్రదాయ ఫక్కీలోనే రాయితే ఎంత రసస్ఫూర్తిని కలిగించాలో అంతకలిగించవు ఈనాటి పాఠకులకు అంతగా రుచించవు. ప్రసిద్ధ వారపత్రికలో ఈ కావ్యము మొదట ప్రచురితమైనప్పుడే పాఠకుల్లో ఏమాత్రము ఆసక్తి కలిగించిందో స్పష్టం. వలిగిన బాటనే ఇంకా వల్గోపేలదులు విద్యాన్ విశ్వం లాంటి విద్వాంసులు, కవితా హృదయం కలవాళ్లు ఆధునిక ఫక్కీలో ప్రత్యేకతను చూపించడము అభిలషణీయంకాదా?

అమరజీవి రూజ్వెల్టు

మూలం: వి. యస్ మణియం

అనువాదం: జి. కృష్ణ

పు. 174 వెల రు. 8/-

ప్రకాశకులు:

యం శేషాచలం అండ్ కంపెనీ

ప్రాప్తిస్థానం: ఎ.వి.డి. రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.

అమెరికన్ అధ్యక్షులలో ప్రాంక్లిన్ డి రూజ్వెల్టు స్థానం ఏనాటికీ చెరిగిపోనిది. రూజ్వెల్టు అమెరికన్ ప్రెసిడెంట్‌గా ప్రపంచము నా అమరమైన కీర్తిగడించాడు. అమెరికా చరిత్రలో పాలుగుసార్లు ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన వారిలో ఈయనే ప్రథముడు. రెమోక్రాటిక్ పక్షములో చాలా కాలము నాయకుడిగావుండి ఆ పార్టీ పక్షాన ప్రతిసారి ఎన్నుకోబడి అమెరికాకు అధ్యక్షుడిగా అమెరికన్ రాజకీయాలలో ఉత్తమప్రమాణాలను నెలకొల్పిన మహనీయవ్యక్తి.

ప్రెసిడెంట్‌గా వున్నప్పుడే రూజ్వెల్టుకు పక్షవాతం వచ్చింది. అయినాతన అర్ధాంగి ఎలియనార్ స్నేహం-సాహచర్యము తోడుకాగా ఆఅబ్బుతో పోరాడుతూనే చిత్తస్థైర్యంతో తన దేశానికి సేవచేస్తూ వుండిపోయాడు. ఈ అబ్బు ముందు ముందు పాకిపోవలసిన మహత్తర కార్యాలకు అతని సన్నద్ధుని చేయడానికి ఈబాధ ఒక పరిశీలన కార్యక్రమము లాంటిదయిందనీ దీని వల్ల అతనికి ఇతరులను అర్థంచేసుకొనే అవలోకన శక్తిని ప్రసాదించిందనీ రచయిత భావం.

కొందరు అమెరికన్ సామాన్యవాదులైన ప్రెసిడెంటులలో రూజ్వెల్టు ప్రజాతంత్రవాది. ప్రపంచంలో ఏ దేశమైనా స్వేచ్ఛకై సాగించే పోరాటాలకు చిత్తశుద్ధితో తోడ్పడడానికి కృషిచేసిన ఉత్తమ రాజకీయవేత్త. 1942 ఆగస్టులో బ్రిటిషు సామ్రాజ్యవాదాన్ని తీవ్రముగా ప్రతిఘటిస్తున్న భారతీయుల ఉద్యమాన్ని అయన జంపర్చాడు. అప్పటి బ్రిటిషు ప్రధాని చర్చిల్‌కు తన అర్థరాత్రి హోదాలో వేడుత్తరాల ద్వారా యెంతో వచ్చరెప్పి భారతీకు స్వాతంత్ర్యం ప్రదానం చేయడం అవసరమని వారించాడు. అందువల్ల కూడా భారత దేశానికి కూడా రూజ్వెల్టు మరింత సన్నిహితుడు.

1929 లో సంభవించిన ఆర్థిక మాంద్యంలో అయన రూపొందించిన మాంద్రీల్ (నవనంవిధానం) అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇప్పటికీ అనుకరణీయమైనది- అనుసరణయోగ్యమైనది.

రూజ్వెల్టు అద్భుత జీవిత గాథకు శ్రీ జి. కృష్ణ హాయిగా తరలించే శైలిలో అనువదించారు.

సమాజ వికాసం, పంచాయతీ రాజ్యం సహకారం

రచన: జవహర్‌లాల్ నెహ్రూ

పు. 214 వెల: రు. 2-50

ప్రచురణ:

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య పరిషత్

హైదరాబాదు-1

భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని అక్షరాల ప్రజల జీవితాలనగా రూపొందించే మహాకార్యక్రమంలో స్వర్గీయ ప్రధాని నెహ్రూ నిరంతరము కృషి చేసినవాడు. పరిపాలనను వికేంద్రీకరించి ప్రజలు ప్రత్యక్షముగా తమనుతాము పాలించుకొని నిజమైన సంక్షేమ రాజ్యాన్ని ఏర్పరించుకోవాలని తపన చెంది తదనుగుణముగా కృషి చేసిన మహనీయవ్యక్తి. ఎంతోదూరదృష్టితో భారత దేశాన్ని పోషిస్తు సమాజముగా రూపొందించి ప్రజలకు నిజమైన అర్థములు సమాన అవకాశాలను కలిగించాలని ప్రయత్నించినఫలితముగానే నేటి పంచాయతీ రాజ్యము ఏర్పడింది. సిద్ధాంత రీత్యా ముందు చూపుతో ఉన్నా; భారతదేశములో పంచాయతీ రాజ్య వ్యవస్థ గ్రామీణులకు సరళమైన రాజకీయాలను, వ్యక్తిగత ద్వేషాలను పంచి పెట్టింది. దానికి బాధ్యత ప్రజలదే అయినా రాజకీయ పాయకులు కలాయితీతో కూడుకొన్న పాయకత్వాన్ని అవలంబించిన వెనుకబడిన స్వప్నము ఒక పీడకలగా ప్రజల ముందు నిలుచుంది. అసూయ- స్వార్థముతో కూడుకొన్న ముఠా రాజకీయాలే ప్రధానముగా దీనికి కారణం.

ఎస్. కె. డే పీఠికలో అభివర్ణించినట్టు నిజంగానె నెహ్రూ "ఒక భావానికి పరిపూర్తి కరీరం- ప్రజాహృదయాలలోంచి ఎగిసివచ్చారు- మూగవోయిన కంఠానికి అయన స్వరము కల్పించారు- కుతకుతలాడే ఎతకు అయన అర్థము కలిగించారు"-

సమాజవికాసం, పంచాయతీరాజ్యం సహకారంఅనే శీర్షికల క్రింద నెహ్రూ వివిధ సందర్భాలలో ఇచ్చిన ప్రసంగాలను సంకలనచేసి ఈ పుస్తకముగా కూర్చి పంచాయతీరాజ్య పరిషత్ వారు తెలుగులో ప్రచురించారు-

వియత్నాంలో అమెరికా కపటనాటకం

ఉల్బమిశార్‌లో రష్యా నాయకులు బ్రెజ్నేవ్ విమర్శ

మాస్కో, జనవరి 16

ఒక వంక దురాక్రమణను విస్తరింపచేస్తూనే మరొక వంక శాంతి సంప్రదింపులని అమెరికా కపటనాటకమాడుతున్నదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నేవ్ తీవ్రంగా విమర్శించారు.

మంగోలియా రాజధాని ఉలన్‌బాతారులో జరగనైన సంవత్సరాల మిత్రత్వ సంధి వత్సరంపై సంతకాలు జరిగిన సమయంలో ప్రసంగిస్తూ బ్రెజ్నేవ్ ఈవిమర్శ చేశారు.

వాస్తవంగా అమెరికా వియత్‌నామ్‌లో శాంతిని కోరుకున్నట్లయితే వాయవ్యమయిన వియత్‌నాం ప్రజల కోరికలను మొదుకు కాతరుచేయదు; శాంతి సంప్రదింపులను మొదుకు ప్రారంభించదు అని వివరించారు.

భారతదేశ పర్యటనకు ఇద్దరు సోవియట్ మంత్రులు

జనవరి 18 న వస్తున్నట్లు ప్రకటన

మాస్కో, జనవరి 16

అఫర్బయిజాన్, టుర్కుమనియాల మహిళా మంత్రులిద్దరు యీ నెలలో భారత దేశం రానున్నారు. భారతదేశములో అమలు జరిగే సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను పరిశీలిస్తారు జనవరి 18 వ తేదీన వీరు ఢిల్లీ చేరుకుంటారు.

అఫర్బయిజాన్ మంత్రి పేరుమూడాం మైదమనెదోవా; టర్కుమనియామంత్రి పేరు మూడాం కుమెదోవా.

భారత - సోవియట్ సాంస్కృతిక ఒప్పందం ప్రకారం వీరిరువురూ భారత దేశంలో రెండు వారాలపాటు పర్యటిస్తారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమచే కరువు తత్వపు మంజూరు

కొత్త ఢిల్లీ, జనవరి 16

కేంద్ర ప్రభుత్వ రంగములోని పరిశ్రమ, హిందూస్థాన్ ఇంజినీరింగ్ అండ్ స్టీల్ లిమిటెడ్ సంవత్సరముల వేతనములో కనీస వంతును ఉద్యోగులకు కరువు తత్వంగా చెల్లించుటకు అంగీకరించింది.

ఈ సంస్థ అధ్యక్షుడు ఢిల్లీ. అలీ లలో రెండు కర్మాగారాలున్నాయి.

లోనస్ కమిషనన వారి సూచనల ప్రకారం పాలకవర్గం ఈచర్య తీసుకొన్నది.

గూడ్సు రైలు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు; ఇద్దరు క్లీనర్ల మృతి

బొంబాయి, జనవరి 16

పశ్చిమ రైల్వేలోని థానే వాడ్ స్టేషన్‌లో జరిగిన ప్రమాదములో గూడ్సు ఇంజిన్ డ్రైవర్లు ఇద్దరూ, క్లీనర్లు ఇద్దరూ మరణించారు.

రెండింజన్లలో గూడ్సు రైలు ఈ స్టేషను నమీపిస్తున్న సమయములో, ఇంజన్‌లు కంట్రోలు తప్పి ఎదురుగా వున్న డెడ్ ఎండ్‌కు గుట్టుకొనుటచేత ఈ ప్రమాదం జరిగిందని ప్రకటించారు.

పరూపవిశాన వధశాలలో విరుద్ధాహారపడిన కార్యకర్తలకు ఈ ప్రసంగాలు చేసిన, జీవాన్ని కలిగిస్తాయి-

శ్రీ కల్యాణసింగ్, శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు శ్రీ కుర్రి వరపు విశ్వేశ్వరరావు వరుసగా మూడు కీర్తికల క్రింద వచ్చిన ఉపన్యాసాలను సరళమైన భాషలో చక్కగా అనువదించారు-

స్వీకారం

సమాజవికాసం

రచన: జవహర్‌లాల్ నెహ్రూ

పు. 64 వెల 0-50 పై

అభ్యుదయ పథంలో ఐదున్నర లక్షల గ్రామాలు

రచన: అతులానంద చక్రవర్తి

అనువాదం: సిద్ధాని వాగభూషణం

పు. 44 వెల: 0-50 పై

గ్రామసేవా సహకార సంస్థ ఏర్పాటు చేయడం ఎలా?

అనువాదం: కళ్యాణసింగ్

పు. 16 వెల: 0-25 పై

సహకార వ్యవసాయము

అనువాదం: సిద్ధాని వాగభూషణం

పు 24 వెల: 0-25 పై

పైరులు పండిద్దాం

రచన: హిరణ్మయకెనీ

అనువాదం: కళ్యాణసింగ్

పు. 72 వెల. 0-60 పై

పై అయిదు పుస్తకాల ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య పరిషత్

(ప్రచురణ విభాగం)

5-9-82/8 బషీర్‌బాగ్

హైదరాబాదు-29

నేటి రాత్రి

ప్రసాద్ ప్రొడక్షన్స్

ఇల్లాలు

(కలర్, బ్లాక్ అండ్ వైట్)

దర్శకత్వం: ఎ. సంజీవరావు

సంగీతం: కె. వి. మహదేవన్

పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

తా॥ కె.వి. వాగేశ్వరరావు, గిరిజాంబిక, వాసంతి, చలం, ప్రభాకరరెడ్డి.

విజయలక్ష్మి

అమీర్‌పేట, హై॥

ఆటలు: 6-00, 9-30

దిల్‌ఖుష్ లోదన్ నరసింహ్మ వార్డునసాగర్

శ్రీరామా-నవరత్న

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేటి రాత్రి

డి. వి. యస్. ప్రొడక్షన్స్:

మంగమ్మ శపథం

దర్శకత్వం: వి. విశలాచార్య

సంగీతం: టి. వి. రాజు

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజబాబు, రాజశ్రీ.

ప్రకాశ్-ముగల్ హోటల్, హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

ఉపా రిలీజ్

12వ సంయుక్త వారం

అనుమానాస్పదమైన వినోదాన్ని చిత్రీకరించిన అసమానగాథా చిత్రం.

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(కస్టమస్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తా॥ సంధా, మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్‌బోస్, మదన్‌పురి, హెలెన్.

దర్శకత్వం: రాజానవాతే

సంగీతం: శంకర్ జైకిషన్

నారంగ్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

21-1-1966 నుండి:

ప్రకాశ్- గుల్జార్

... విజయ రిలీజ్

10వ సంయుక్త వారం

ఈ చిత్రంలో మన సైనికులు చేసిన యుద్ధ తంత్రాలు, త్యాగాలు గలవు.

చేతన్ ఆనంద్ వారి:

హకీకత్

(రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం)

తా॥ బాల్‌రాజ్ సహాని, ధర్మేంద్ర, జయంత్, విజయ్‌ఆనంద్, చాందీ ఉస్మాని, మాతన నటి ప్రియ.

దర్శకత్వం: చేతన్ ఆనంద్

సంగీతం: మదన్ మోహన్

రాయల్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 2-45, 6-00, 9-30

4 రోజులు మాత్రమే

తెక్నికలర్ చిత్రాలకి సమానమైన పాపులర్ చిత్రం.

ఇంటర్‌పోల్ కోడ్ 8

(కాలోస్కోప్ అండ్ ఈస్ట్‌మన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తా॥ తసుయా మిహాషి, మసాటో సాటో, యస్కి హాట్ షి కి, కేకో వాకబయాషి.

ప్యాలెస్-హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

అద్భుత కాకర్షణ:

"లిటిల్ రాస్కెల్"

—హాన్సవిక్చర్స్ రిలీజ్

22వ సంయుక్త వారం

రామానంద్ సాగర్ వారి:

ఆర్జూ

(ఈస్ట్‌మన్ కలర్)

తా॥ రాజేంద్రకుమార్, సాధన, ఫిరోజ్‌ఖాన్, నళినీ, నజీర్‌హుసేన్, మెహమూద్.

సంగీతం: శంకర్ జైకిషన్

జమ్‌ఖుడ్- హైదరాబాద్ (వర్ కండిషన్డు)

మినర్వా-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు 2-30, 6-0

మినర్వా - సికింద్రాబాద్‌లో 4 రోజులు మాత్రమే

-కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

నేడే చూడండి:

దీపక్-హైదరాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

తా॥ ఎన్. టి. రామారావు, కాంచన, రంగారావు, శాంతారావు, గీతాంజలి.

వాణిజ్య వ్యాపార మార్కుల 1958 చట్టం

ట్రేడ్ మార్క్ నోటీసు



వాణిజ్య వ్యాపార మార్కుల 1958 చట్టం క్రింద నిర్వర్తించబడిన వాణిజ్య వ్యాపార మార్కుల 1959 నిబంధనల 4వ షెడ్యూల్ యొక్క 84 సూత్రములోని విడికి సంబంధించిన ప్రకారం 1962 సంవత్సరంనుండి ఆంధ్రప్రదేశ్, సికింద్రాబాద్, ముషీరాబాద్‌లోని కూలోక్‌పూర్‌నందు ఎస్. ఎస్. రాజకిషోర్ బీడి ఫ్యాక్టరీగా శ్రీ ఎస్. ఎస. కిషోర్ నుద్దేశించి వాళ్లయింట్లు మరియు వారి వారసులు పైన పేర్కొన్న ట్రేడ్‌మార్కు నువయోగించుకొనుచు విశాలంగాను, విస్తారంగాను, ప్రత్యేకంగాను వ్యాపారాన్ని నిర్వహించుకొనుచున్నారని ఇందుమూలమున తెలియజేయడమైనది.

కావున పైన పేర్కొన్న ట్రేడ్ మార్కునుగాని లేక దీనికి సమీపమైన గుర్తులుగాని ఆకేక అదేవిధమైన ఉత్పత్తులు చేయుటగాని అరుపకూడదని ఇందుమూలమున ప్రజలను హెచ్చరించనైనది. ఏ విధమైన అక్రమం జరిగితే యెడల అట్టివారిపైన న్యాయబద్ధమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును.

ప్రతివారు పైన పేర్కొన్న ప్రకారము అనుసరించవలసినదిగా కోరనైనది.

ది గ్లోబ్ ట్రేడింగ్ కంపెనీ

పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ అటార్నీస్

వినాయకరావు బిల్డింగ్స్,

మోజంజాహిమార్కెట్, హైదరాబాద్-1 (ఆం.ప్ర)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

సికింద్రాబాద్ డివిజన్

నెం. 4118 /E(W-5) 65-66/1 తేది. 15-1-66

ప్రకటన (సవరణ)

సి. ఐ మెటీరియల్స్ హ్యాండ్‌పైప్స్ మరియు డ్రైనేజ్ అండ్ రోడ్ పనుల సరఫరాకై క్రమంగా జనవరి 6 మరియు 9 తేదీలలో ప్రకటించబడియున్న టెండర్ నోటీసు నెం. 80/E (W-5) తేది. 5-1-1966 మరియు నెం 4118/E(W-5)/ 65-66 తేది 7-1-66 యొక్క ప్రకటనలో కొద్ది భాగపుమార్పు, దరఖాస్తులు స్వీకరించే తేది మరియు టెండర్ డాక్యుమెంట్లు యిచ్చే తేదీలను; భారత ప్రధాని ఆకస్మిక మరణంపట్ల సంభవించిన సెలవులవల్ల పూర్వం నిర్ణయించిన తేది. 12-1-1966ను దిగువ సవరించిన ప్రకారం పొడిగించనైనది.

ఖరీదులో టెండర్ డాక్యుమెంట్ల కొనుటకై దరఖాస్తులు పంపవలసిన ఆఖరు తేది.	టెండర్ డాక్యుమెంట్లు ఇచ్చేతేది	టెండర్లు స్వీకరించే తేది
17-1-1966	19-1-1966	22-1-1966 సా॥ 8-00 గం. వరకు

అడిషనల్ సిటీ ఇంజినీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్.

సెంట్రల్ రైల్వే - టెండర్

సికింద్రాబాద్ - మౌలాలివద్ద సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్ నోటీసు మార్పు

అనివార్య కారణాలవల్ల పైన పేర్కొన్న పని, దిగువ పంతకం చేసిన వారి కార్యాలయంలో టెండర్లు స్వీకరించే తేదిని 31-1-66 సోమవారపు మధ్యాహ్నం 14-30ల వరకు పొడిగించనైనది. టెండర్లు అదేరోజు సా॥ 15-0 గం. తెరువబడును.

2. టెండర్ ఫారములు 24-1-66 సా॥ 16-0 గంటల వరకు పోస్టు ద్వారా పంపించుట కొనసాగించబడును. తరువాత వ్యక్తిగతంగా కోరేయెడల 29-1-1966 మధ్యాహ్నం 18-0 గం. వరకు యివ్వబడును.

ఇంజినీర్-ఇన్-ఛీఫ్

సికింద్రాబాద్.

నేడే చూడండి!

ఆత్మవృతమైన అపరాధ పరిశోధకగాథా చిత్రం.



జమీందార్

సాగర్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

21-1-66 శుక్రవారం ఉ॥ 11-45కు

గొప్ప ప్రారంభం

గగన పరిధుల్ని అధిగమించి అమర త్వానుభూతి పొందిన ప్రణయ గాథా చిత్రం

కిరన్ ప్రొడక్షన్స్:

నీలా ఆకాశ్ (ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత మరియు దర్శకుడు: రాకేంద్రభటియా సంగీతం: మదన్ మోహన్ కథ: మోహన్ కుమార్

తా: ధర్మేంద్ర, మాలాసిన్హా, మెహమూద్, కళ్యాణ్, రాజ్ మెహర, సులోచన, మదన్‌పురి.

ప్యాలెస్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్ ప్రకాష్ మంగళ్‌హాట్, హైదరాబాద్

జనవరి 21 నుండి 28 వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-45, 2-00, 6-15, 9-30

-కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

గోవాకు ప్రత్యేక విద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి 16

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచటానికి అతిసాహసముతో రచించిన వివిధ పథకాలు విషయవంతమవటానికి గోవాకు ప్రత్యేకంగా ఒకవిద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్రాన్ని నేటాయించవలసిందిగా గోవాముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బండోద్కర్ కేంద్రాన్ని కోరినట్లువిశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇరవై అయిదుకోట్ల రూపాయల వ్యయంతో పడ్కిలో నిర్మితమౌతున్న ఎరువుల కర్మాగారానికి రానున్న 10 సంవత్సరాల్లోనూ 100,000కిలోవాట్ల శక్తి అవసరమౌతుందని అంచనా వేయబడింది. ఈ అవసరాన్ని తీర్చగల విద్యుత్ కేంద్రం గోవారాష్ట్రములో ఎక్కడా లేదు.

1970 అంతానికి మొత్తం 70,000 కిలోవాట్ల శక్తిని సరఫరా చేస్తామని వాగ్దానంచేసిన మైసూరు రాష్ట్రము, గతసంవత్సరం ఇవ్వవలసిన 5,000కిలోవాట్ల శక్తినే ఇవ్వలేకపోయింది. మహారాష్ట్ర, 80నుండి 40 కిలోవాట్ల వరకూ శక్తినివ్వగలమని కాపాడేసింది. కాని సరఫరాకు కావలసిన పరికరాలు లభించకపోవటంవలన ఆ సహాయము లభించటానికి మరికొన్ని వత్సరాలు పట్టుంది.

ఈ కారణాలదృష్ట్యా రాష్ట్రంలో ప్రత్యేక విద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్రాన్ని నెలకొల్పటం అత్యవసరం. అందుకని ఎరువుల కర్మాగారాన్ని నిర్మిస్తున్న ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారినే స్వయంగా విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నెలకొల్పుమని ముఖ్యమంత్రి కోరారు. ఎరువుల కర్మాగారానికి కావలసిన శక్తిపోను, మిగులుశక్తిని రాష్ట్రములోని ఇతర పరిశ్రమలు అంగీకారమైన నెలకు వినియోగించుకొనే అవకాశం ఉందని రాష్ట్రముఖ్యమంత్రి చెల్లడించారు.

ఈ విషయంలో గోవాఅధికారులకు ప్రణాళిక సంఘానికి మధ్య చర్చలు జరిగాయి. త్వరలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని భావించబడుతున్నది.

(యు.పి.యస్)

దేహాంతర్భాగాలను చూచే 'నేత్రం'

పోలిస్ శాస్త్రవేత్త కనిపెట్టిన క్రొత్త సాధనం

న్యూఢిల్లీ, జనవరి 16

మానవ శరీరంలోని ఏ భాగాలలో లోపం ఉన్నది కనిపెట్టగల నేత్రాన్ని తయారు చేశారు.

ఈ సాధనాన్ని ఒక పోలిస్ శాస్త్రవేత్త తయారు చేశారు.

దేహాంతర్భాగాలను పరిశీలించేటపుడు ఈసాధనం సూపర్‌సోనిక్ శబ్ద తరంగాలను ఉపయోగిస్తుంది.

పోలిస్ వార్తాసంస్థ ప్రకటించిన దానినిబట్టి ఈ సాధనపు వివరాలు ఇలా ఉన్నాయి:

ఈ సాధనం పరీక్షించవలసిన శరీర భాగంలోనికి సూపర్‌సోనిక్ శబ్ద తరంగాలను పంపుతుంది. మరొకవిద్యుత్ యంత్రం ఈతరంగాలు శరీరము భాగములో టిస్యూలకు తగిలి తిరిగి ప్రతిధ్వనిని చేస్తాయి ఈ ప్రతిధ్వనిని ఒక విద్యుత్ యంత్రం రికార్డు చేస్తుంది.

ప్రతిధ్వనిని తెచ్చే తరంగాలు ఒకే స్థాయిలో లేక చెదిపోయినట్లయితే, ఆ భాగాలలో లోపంవున్నట్లు గుర్తిస్తారు.

పశ్చిమ బెంగాల్‌లో విప్లవాత్మక ఆహార విధానం

కలకత్తా, జనవరి 16

(యు.పి.యస్.) పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్, ప్రముఖ వాయకుడైన శ్రీ అతుల్యఘోష్‌ల పోత్సాహముతో రాష్ట్రప్రభుత్వం సమసమాజ స్వామ్య సిద్ధాంతాలకు శ్రీకారమైన విప్లవాత్మకమైన ఆహార విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. ఈవిధానం కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ సభ్యుల్ని కొందరు మంత్రులను వణికించిందన్న మాట నిజం. ఈవిధానాన్ని సమర్థించలేనివారు లోలోపల గుసగుసలాడుతూ చెవులు కొరుక్కున్నారు. బహిరంగంగా మాత్రము ప్రభుత్వాన్నే సమర్థిస్తున్నారు; కారణం ప్రజలకు ఈ విధానం నచ్చింది. వారు ప్రభుత్వాన్ని ఈ విషయంలో బలపరుస్తున్నారు.

ఈ నూతన ఆహారవిధానం రాష్ట్రంలోని రాజకీయ చిత్రస్వరూపాన్నే పూర్తిగా మార్చివేసిందనటములో అతిశయోక్తి మాత్రంలేదు. ముఖ్యమంత్రి శ్రీ పి.సి.సేన్, ఈవిషయంలో కాంగ్రెసువారి అభిప్రాయాల కంటే ప్రజాభిప్రాయానికే ఎక్కువ విలువ ఇస్తున్నారు. కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజల్లోనితనస్థానాన్ని కోల్పోతుందని ఆయన పదేపదే చెప్తున్నాడు. శ్రీ అతుల్యఘోష్ ఆయన్ను సమర్థిస్తూ వర్తకవాణిజ్య ప్రముఖుల్ని భూస్వాముల్ని ఋణదాతల్ని సమర్థించే కాంగ్రెసువర్గాలకు హెచ్చరిక చేస్తున్నాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ధనవంతుల చేతిలోనున్నట్లుయింది. చాలామంది కాంగ్రెసు సభ్యులు భూస్వాములు, ఋణదాతలు, పెట్టుబడిదారులు అయి ఉండటము దీనికి కారణం. ఇక వీరి ఆటలుసాగవు; సాగనివ్వం; తగు సంస్కరణలతో రాష్ట్ర కాంగ్రెసు పునరుద్ధరణ జరిగి తీరుతుంది" అని అతుల్యఘోష్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆయన క్లాకు మార్కెటు బారులను పేరాశ దురాశ పరులను, ఆహార ధాన్యాలను అక్రమముగా నిలువచేసే వారిని ప్రభుత్వము క్షమించదని, కఠిన శిక్షలు విధించటం జరుగుతుందని హెచ్చరించారు.

1966 అక్టోబరు నుండి నేటివరకూ ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలను పునరావలోకిస్తే, ఇంతవరకూ 4277 మందిపై ధాన్యం నియ్యం వ్యాపారంలో మోసం చేశారని అభియోగాలు తీసుకురాబడ్డాయి. వీరిలో 1588మంది వేరాల్ని విచారించి కఠిన శిక్షలువిధించటము జరిగింది.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంటైన శ్రీ అజయముఖర్జీ, ప్రస్తుతం ఉత్తర బెంగాల్‌లో పర్యటిస్తున్నారు; కాంగ్రెసు రాజకీయ నడవడిలో ప్రజాస్వామ్య విరుద్ధ చర్యల్ని ఆయన బహిరంగ సభల్లో ప్రవేశపెట్టిమాటుతూ, గాంధీజీ బాటలో, నెహ్రూజీ, అడుగులో నడవటం మన కర్తవ్యమని, గాంధీజీ రాజకీయ సిద్ధాంతాలూ, నెహ్రూజీ ప్రజాస్వామ్య జీవన ఆదర్శాలు మనకు శిరోధార్యాలని ఆయన అన్నారు.

ఇది ఇలా ఉండగా, కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘం వారు, శ్రీ అజయముఖర్జీ ప్రభుత్వ ఆహార విధానాన్ని వ్యతిరేకిస్తున్నాడని, ప్రజలలో కాంగ్రెసు ప్రతిష్టకు భంగం కల్గిస్తున్నాడని, భూస్వాములను ఋణదాతలను సమర్థిస్తున్నాడని, అభియోగము తెచ్చారు. అంతేగాదు, కాంగ్రెసు పేరుతో వసూలుచేసిన నిధుల్ని కాంగ్రెసుకు అరుచేయలేదని కూడా ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు వ్యవహారాల్ని అర్థం చేసుకున్న అధిష్ఠాన సంఘం, రాష్ట్ర కార్యనిర్వాహకవర్గాన్ని రద్దు పరచి, స్థానే అయిదుగురు సభ్యులుగల అడ్‌హాక్ కమిటీని (రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలను చూసేందుకుగాను) నియమించాలని తలచినట్లు విశ్వసనీయముగా తెలుస్తున్నది.

వామపక్ష కమ్యూనిస్టులు

రాష్ట్రంలో కాంగ్రెసు వ్యవహారాలలా ఉంటే, ఇటు వామపక్ష కమ్యూనిస్టులు, దేశరక్షణ నిబంధనను రద్దుచేయాలంటూ ఆందోళన ప్రారంభించారు. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, సభలు సమావేశాలనుంచి నిషేధిస్తూ ఉద్దేశించిన బిల్లును ప్రభుత్వము ఉపసంహరించుకోవాలని, ఇక్కడ అక్కడ సభలు జరుపుతూ ప్రసంగిస్తున్నారు. ఇండో-చైనా సరిహద్దు తగాదాలు, పాకిస్తాన్‌తో ఏర్పడిన రాజకీయ విభేదాలు, శాంతియుతంముగా పరిష్కరించుకోవాలని, దేశములోని పెట్టుబడిదారులను ఉద్ధరించటానికి, సామాజ్యవాదులయిన కొందరు విదేశీయుల మెప్పుపొందటానికి పరిహద్దు సమస్యల్ని సజీవంగా అట్టిపెట్టారని, వామపక్ష కమ్యూనిస్టు ప్రముఖులు మొహమ్మద్ అలీ (యం-యల్-సి-), అమర్ లోస్ (యం-యల్-ఏ), డా॥ నారాయణరే (యం-యల్-ఏ) లు ఉపన్యసిస్తున్నారు.

ప్రస్తుతం అమలులోఉన్న డిఫెన్స్ రూల్స్‌లో ఎటువంటి కోతను సహించమని, దున్నేవాడికి భూమి దత్తము చేయటం అవసరమని, ఆహారపదార్థాల ధరలలో పెరుగుదలను అరికట్టాలని, వీరు విచారాలు చేస్తున్నారు.

అడవుల్లో-అగ్ని ప్రమాదాలు

అడవుల రక్షణవిధానం గురించి అంతర్జాతీయ ఆహార-వ్యవసాయ సంస్థ 1961లో కొన్ని సూత్రాలను ఏర్పర్చింది. "అడవులకు మనుష్యులవల్లకాని, అగ్నిచేదవుడుగులు ఇతర ఇతర వృక్షాలకు సంబంధించిన జబ్బులవల్లకాని నష్టం వాటిల్లకుండా రక్షణ కల్పించాలి" అనేది వాటిలో ఒక ప్రధాన సూత్రం.

ఈ సూత్రాన్ని పాటించి అంతర్జాతీయ సంస్థయొక్క ఆశయాన్ని అన్ని దేశాలు ఆచరణలో పెట్టడం ఎంతో అవసరం. అటవీ సంపదను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి రాష్ట్రంపైన వున్నది.

పచ్చగా పెరిగే పెద్ద వృక్షాలు పూర్తిగా కాలిపోని మాట నిజమే. కాని వేడిప్రభావంవల్ల చెట్లకు సహజముగావున్న దార్ఢ్యము సన్నగిల్లుతుంది. కొన్నిమార్లు చెట్లు లోపలదొల్లగామారి పనికిరాకుండాకూడా పోతాయి. అంతేకాదు అనేక రకాలైన ఇతరనష్టాలుకూడావున్నాయి- రేపటి మహా వృక్షాలైన చిన్న, చిన్న మొక్కలు ఈరోజే దగ్ధమైపోతాయి. భూమి నిస్సారమవుతుంది. విలువగల పెద్ద వృక్షాలు ఇకముందు ఆ ప్రాంతాల్లో పెరిగే అవకాశము ఉండదు. సారవిహీనమైన భూములో పనికిరాని మామూలు మొక్కలే పుటుకవస్తాయి. ఆవిధముగా అటవీసంపద బాగా దెబ్బతినే ప్రమాదము వుంటుంది-

పశువులు తినగలిగే మంచి గడ్డి పెరిగేబదులు, వెలుసు రకము గడ్డి పెరిగి పశువులకు ఉపయోగపడకుండా అవుతుంది పశువులు ఈ ప్రాంతములోని గడ్డిని తినలేవు. దానితో పశుగ్రాసము క్రమముగా లభ్యము కాకుండా పోవచ్చును.

అగ్ని ప్రమాదాలలో అనేకమైన జంతువులు. ముఖ్యముగా పక్షులు, చిన్న జంతువులు చనిపోవచ్చు. ఇంకా కొన్ని జంతువులు నిరాశ్రయములై పోవచ్చు.

అడవులలో చెలరేగే ఈ అగ్ని ప్రమాదాలకు చాలావరకు మనుష్యులే కారణం. తెలంగాణా ప్రాంతాలలో బీడీ ఆకుల కంట్రాక్టర్లు, కూలీలు మంచివి, సున్నితమైన బీడీ ఆకులు వస్తాయనే నమ్మకముతో అడవికి నిప్పు పెడతారు. ఆ గుత్తాదార్లు తగిలించే అగ్నివల్ల మంటలు క్రమముగా అలుముకొని పెద్ద అడవులు కూడా సాంతము కాలిపోయే ప్రమాదాలు వున్నాయి. తునికిచెట్లను కాస్త్రీయముగా కొమ్మలు నరకడం, జాగ్రత్తగా కాపాడడం బీడీ ఆకులు ఆశించిన విధముగా లభిస్తాయి. కాబట్టి మంచి రకము ఆకులకోసము అడవులు తగలబెట్టడం అవసరం.

కొన్నిమార్లు అడవుల్లో నివసించే ఆదిమవాసులు ఇప్పపువ్వు ఏరుకోవడానికి వీలుగా వుంటుందని భూమి మీద ఎండుటాకులకు నిప్పు పెడతారు ఇవి పెద్ద మంటలౌతాయి.

ఇక అడవుల్లోపనిచేసే కార్మికులు సాధారణముగా అశ్రద్ధతో అగ్గిపుల్లలను లేక కాలుతున్న సిగరెటు పీకను గుబురుగా వుండే మొక్కల మధ్య పారవేస్తారు. వీటివల్ల అగ్ని ప్రమాదము జరిగి అరణ్యాలకు ఎంతో నష్టాన్ని కలిగిస్తాయి.

ఈవిధముగా అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలన్నీ మనము చేతులారా చేయడంవల్లనే జరుగుతున్నాయి.

అడవులలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా విదేశాలలో పటిష్టమైన అగ్ని నిరోధక చర్యలను అమలు చేస్తున్నారు. చుట్టుపట్ల నివసించే ప్రజలలో ప్రచారము ద్వారా జాగ్రత్త ప్రజలకు నచ్చజెప్పి అగ్నినిరోధక చర్యలను విజయవంతము అయ్యేటట్లు చేస్తున్నారు.

అగ్నిమాపక దళాలు లేక అగ్ని నిరోధక దళాలని అటవీ శాఖలు కూడా ఏర్పర్చి అవసరమైనయంత్ర పరికరాల సహాయముతో అగ్ని వ్యాపించకుండా చూస్తున్నారు. ఆయాదేశాలలోని అడవులలో అగ్ని ప్రమాదాలను కనిపెట్టడానికి ఆధునిక యంత్రాలు వున్నాయి. అడవులలోని ముఖ్యమైన సానాలలో ఎత్తయిన కట్టడాలను నిర్మిస్తారు. 24 గం. పాటు కావలివారు ఆ కట్టడాలలో వుండి చుటు పక్కల అగ్ని చెలరేగగానే కనిపెడతారు. నిప్పు కనపడగానే హెలికాప్టర్లు విమానాల సహాయముతో అగ్నిని నిరోధించే రసాయనాలను, నీళ్ళను చల్లి అగ్నిని అదుపులోకి తెస్తారు. ఈపద్ధతులన్నీ విదేశాలలో ప్రస్తుతం అమలులో వున్నాయి. అడవులలో అగ్నిమాపక చర్యలను విజయవంతముగా అమలు పర్చాలంటే శిక్షణ పొందినసిబ్బంది, అవసరమైన యంత్రసామాగ్రి అవసరం. వీటి అన్నింటికి ఎంతో ధనవ్యయము కూడ జరుగుతుంది. అందుకే మన దేశములో పద్ధతులు ఇంకా ప్రవేశపెట్టడము జరగలేదు-

మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరము అడవిప్రాంతాలలో సగటున 70వేల ఎకరాల ప్రాంతము అగ్ని ప్రమాదాలకు లోనవుతున్నది. గత నాలుగు సంవత్సరాలలో ఈఅరణ్య అగ్నిప్రమాదాలను నిరోధించడానికి మొత్తము 40వేలరూ॥ల వ్యయము జరిగింది. అనగా ప్రతి సంవత్సరము దాదాపు 0వేల రూ॥ల ఖర్చు జరుగుతూవుంది- అడవులవల్ల దాదాపు 4,75కోట్ల రూపాయల రెవెన్యూ ఆదాయము వస్తున్నందువల్ల ఈ అడవులన్నాయి.

వులలో అగ్నినిరోధక చర్యలకోసం ప్రస్తుతము ఖర్చుఅవుతున్న మొత్తం అతి స్వల్పం- అయినా కూడ మన రాష్ట్రములో అటవీ శాఖ తనకు వున్న పరిమితులలో వివిధ అగ్ని నిరోధక చర్యలను ఆచరణలో పెడుతూవుంది.

వీటిలో ముఖ్యంగా అడవులలో పెంచిన చేకు, సరివి, వెదురుతోటలలో అగ్నిని కనిపెట్టే ఏర్పాట్లు చేస్తున్నది-చెట్లచుటు అనవసరమైన చెత్తా చెదారం ఓడకుండ వాటివల్ల నిప్పు త్వరగా అంటుకోకుండ జాగ్రత్తచర్యలు తీసుకుంటూవుంది-

అడవులలోవున్న అగ్ని నిరోధకానికి ఏర్పరచిన లైన్లను జాగ్రత్తగా కాపాడుతూ వుండడము-

రిజర్వు బౌండీలను అగ్ని నిరోధక లైన్లుగా ఉపయోగించుకోడానికి చర్యలు తీసుకోడము-

ఇక ఇతర దేశాలలో పున్నట్టు మన ప్రాంతాలలోని అడవులలో అగ్నిని కనిపెడేందుకు ఎత్తయిన కట్టడాలులేవు- కావలసిన ఆధునిక యంత్ర పరికరాలు కూడ అందుబాటులోలేవు ప్రస్తుతం ఆర్థిక సౌకర్యాలు తగినంతగా లేనందున అగ్ని నిరోధక ఏర్పాట్లను సమర్థవంతముగా చేయలేకపోవడం జరుగుతున్నది-

ప్రజల సహకారము చాలా అవసరము-"ప్రజల సహకారము లేనిపక్షములో ఎంత సమర్థమంతమైన అటవీవిధానము కూడ విజయవంతము కాలేదు-ఎంతో జాగ్రత్తగా అడవుల సంపదను రక్షించే ఏర్పాట్లనుచేసినా, ప్రజల హృదయపూర్వకమైన సహాయము లేకుండ అవి నెరవేరవు," అని భారతజాతీయ అటవీ విధానము స్పష్టపరుస్తునే వుంది-అందువల్ల అడవులలో అగ్ని నివారణ చర్యలకు ప్రజల సహకారము చాలా అవసరము-ఈ నివారణకు ప్రజలు తప్పకుండా సహకరించాలని రాష్ట్రము శాసనము కూడ చేసింది-సహకరించని పక్షములో ప్రభుత్వము ఆ ప్రాంతాల ప్రజలకు శిక్ష కూడ వేసేందుకు చట్టముద్వారా అధికారాన్ని కలిగివుంది-అయినా అడవుల చుటుపట్ల వున్న గ్రామ వాసులు తమకు తాముగా ముందంజవేసి సహకరించడము అభిలషణీయము-అక్కడి ప్రజలు అడవులలో జరిగే అగ్ని ప్రమాదాలవల్ల వాటిల్లే నష్టాల గురించి సక్రమముగా తెలుసుకొని వుండాలి- అటవీ సంపదకు వాటిల్లే అపారనష్టాన్ని గ్రామవాసులు గ్రహిస్తే ఎంతో మేలు జరుగుతుంది ఇక కొందరు గ్రామవాసులు అడవులలో సంభవించే అగ్ని ప్రమాదాలు అటవీశాఖ నిర్బంధివల్లనే అని అనుకుంటూ వుంటారు-ఏదో శాస్త్రీయ అవసరాలకోసము అటవీశాఖవారే నిప్పంటించి అగ్ని ప్రమాదాలను కలిగిస్తారు ప్రజలలో ఒక దురభిప్రాయము ప్రబలి వుంది-ఈ దురభిప్రాయాన్ని సక్రమమైన ప్రచారముతో తొలగించవలసిన అవసరము వుంది-అడవులలో మనుష్యులవల్లనే సంభవించే అగ్ని ప్రమాదాలను మనుష్యుల సహకారము వల్లనే నివారించే అవకాశాలు వున్నాయి.

ఉర్దూ సంస్థల అధ్యర్యాన శాస్త్రి స్మారక సభ

హైదరాబాద్, జనవరి 16

అంజుమాన్ కారిజీ ఉర్దూ, ఇదారా అదీబియత్ ఉర్దూ, ఉర్దూ మజ్లిస్ సంస్థల సంయుక్త యాజమాన్యాన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మరణానికి సంతాపాన్ని ప్రకటించుటకు సమావేశము జరిగింది

గుజరాత్ మాజీ గవర్నర్ మెహదీ నవాజ్ జంగు సభకు అధ్యక్షత వహించారు

సభ వారు ఆమోదించిన తీర్మానములో శ్రీ శాస్త్రి ఉర్దూ భాషమీద అభిమానము మొదలు పేర్కొన్నారు. వారు ప్రధానిగా పనిచేసిన 18 మాసాల కాలమూ భారత చరిత్రలో స్వర్ణ అధ్యాయముగా నిలిచి పోతుందని అన్నారు.

సభలో అంజుమాన్ కార్యదర్శి హమీద్ రహమాన్, సయ్యద్ అలీ అక్బర్, రాయిలాజీ పెర్షాద్ లు ప్రసంగించారు.

శ్రీమతి తిరాజాను సయీద్ శ్రీ శాస్త్రిపై వ్రాసిన గీతాన్ని చదివారు.

పంజాబ్ జనసంఘ్ ఎన్నికల కార్యక్రమం

చండీగఢ్, జన 16

పంజాబీసుబా సమస్య రాలోపు సాధారణ ఎన్నికల్లో జనసంఘ్ విజయానికి అవకాశాన్నిస్తుందని భావిస్తున్నారు.

గత సాధారణ ఎన్నికల్లో పంజాబ్ జనసంఘ్ మొత్తం 154 స్థానాలలో ఎనభయి స్థానాలకు పోటీ చేసింది. అయితే అకాలీలు కాంగ్రెసుతో పొత్తుపెట్టుకోవటంవలన ఎనిమిది స్థానాలు మాత్రమే దక్కాయి.

ఈసారి గూడా జనసంఘ్ పంజాబీసుబా సమస్యను వ్యతిరేకిస్తూ పంజాబ్ విధాన సభకు ఎనభయి స్థానాలలో పోటీకి విలువ సూచిస్తుంది. అందుకుగాను వారు కాంగ్రెసు అధిష్ఠాన సంఘముతో వ్యతిరేకిం సంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ భగవత్ దయాల్ శర్మ, విద్యాశాఖ మంత్రి శ్రీ ప్రబోధచంద్ర, హోమ్ శాఖ మంత్రి శ్రీ దర్శాసింగ్‌లను సమర్థించటానికి నిశ్చయించినట్టు రూఢిగా తెలుస్తున్నది (యు.పి.యస్.)

కాన్పూర్, జనవరి 16

అఖిల భారత జనసంఘ్ మహాసభలు వచ్చే ఏప్రిల్ 2 నుండి 4 వరకు జలంధర్‌లో జరుగుతాయని నేడు ఇక్కడ సంఘ్ పర్యంగు కమిటీ ప్రకటించింది.

పాలనరహిత విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులను విస్మరిస్తూవారు, మిశాయి తయారుదారులను సమర్థిస్తున్నారు.

మొనగాళ్లకు మొనగాడు

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

నేడు 2.30, 6.00, 9.30

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్: అనిల్ ప్రకాష్ ఎంటర్‌ప్రైజెస్

నేడే చూడండి! నేడే చూడండి!

పేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసిపోవుచున్నవి!

రామకృష్ణ ఎన్. ఏ. టి. కంబైన్స్

శ్రీకృష్ణ పాండవీయం

చిత్రానువాదం, దర్శకత్వం: యన్. టి. రామారావు

సంగీతం: టి. వి. రాజు నిర్మాత: యన్. త్రివిక్రమరావు

తా: ఎన్. టి. రామారావు, శాంతారావు, ఉదయ్‌కుమార్, రాజనాల, బాలయ్య, శోభన్‌బాబు, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, సత్యనారాయణ, కె. ఆర్. విజయ, ఎస్. వరలక్ష్మి, గీతాంజలి, రత్న.

ప్రభాత్ (హైదరాబాద్) అశోక్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 3 ఆటలు: 1-45, 5-45, 9-30

రామా (వరంగల్) అశోక్ (నిజామాబాద్) వెంకటలక్ష్మి (ఖమ్మం)

-ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్

Edited printed and published by N. Narothama Reddy at Golkonda Publications Ltd Golkonda printing press Hyderabad